## విలేఖరులు కావలెను

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారిగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:167 | గురువారం,జనవరి 08,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## మోదీని ట్రంప్ కిడ్నాప్ చేస్తారా అన్న కాంగ్రెస్ నేత.. బీజేపీ స్పందన



- వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిన అమెరికా
- మన దేశంలో కూడా ఇలాగే జరిగితే పరిస్థితి ఏమిటన్న చవాన్
- దేశ ప్రతిష్టను అవమానించడమే అంటూ బీజేపీ మండిపాటు

ఢిల్లీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్ చేసిన ఒక వ్యాఖ్య ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా ఆర్మీ ఆపరేషన్‌లో పట్టుకుని తీసుల్లిన సంగతి అందరికీ తెలుసు. డ్రగ్స్ కేసుల్లో ఆరోపణలు ఉన్న మదురోను ట్రంప్ ఆదేశాల మేరకు యూఎస్ బలగాలు బంధించాయి. దీన్ని ఉదాహరణగా తీసుకుని చవాన్ మాట్లాడుతూ... వెనిజువెలాలో జరిగినట్టు భారత్‌లోనూ జరిగితే? పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మిగతా..2లో

## వీధి కుక్కల కేసు విచారణలో సుప్రీం కీలక వ్యాఖ్యలు



- కుక్క ఏ మూడ్ లో ఉందో ఎవరూ ఊహించలేరన్న సుప్రీం ధర్మాసనం
- కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న

ఢిల్లీ : వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మిగతా..2లో

## ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



- జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపణ
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు సర్పంచ్ ఎన్నికలు జరిగాయని వెల్లడి
- బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లను గెలుచుకుందని వెల్లడి

హైదరాబద్: ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మిగతా..2లో

## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్.. రేవంత్ రెడ్డి సమక్షంలో

# కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు

- ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు
- తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి



హైదరాబాద్: ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. మరో ముగ్గురు కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్లు ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదివరకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మి, జి. చంద్రకళ, డి. సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూనివర్సిటీ భూములను టార్గెట్ చేస్తోంది

యూనివర్సిటీ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.



హైదరాబాద్: : రెండేళ్లలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విశ్వవిద్యాలయాల భూమును పదే పదే టార్గెట్ చేస్తోందని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ చర్యల వల్ల విద్య, పరిశోధనల పట్ల ప్రభుత్వ ఆలోచనపై సందేహాలు వ్యక్తం అవుతున్నయన్నారు. ఈవాళ ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేసిన హరీశ్ రావు.. తొలుత ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయాల నుంచి 100 ఎకరాలకు పైగా భూమిని బలవంతంగా

## నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్- ఉగ్రవాదంపై పోరు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చలు



- ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు మోదీ ఫోన్ కాల్
- భారత్, ఇజ్రాయెల్ సంబంధాల గురించి చర్చలు
- నెతన్యాహు, ఇజ్రాయెల్ వాసులకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన భారత ప్రధాని

ఢిల్లీ : ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ లో మాట్లాడారు. మిగతా..2లో

## ఫ్రాన్స్ అధ్యక్షుడు తనను ప్రాధేయపడ్డారంటూ ట్రంప్ హేళన

- 'ప్లీజ్, డొనాల్డ్ ట్రంప' అంటూ తనను బతిమాలాడాడన్న ట్రంప్
- రిపబ్లికన్ చట్టసభ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యలు
- ఔషధ ధరల పెంపు విషయంలో ప్రాధేయపడినట్లు వెల్లడి



ఢిల్లీ : ఒకానొక సందర్భంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ తనను ప్రాధేయపడ్డారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఔషధ ధరల పెంపు గురించి ప్రస్తావిస్తూ మేక్రాన్‌ను ఆయన హేళన చేశారు. "ప్లీజ్, డొనాల్డ్ ట్రంప అంటూ మేక్రాన్ తనను బతిమాలారని రిపబ్లికన్ చట్టసభ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యానించారు. గతంలో ఇరువురి మధ్య జరిగిన సమావేశాన్ని ఆయన ప్రస్తావించారు.ఫ్రాన్స్ ఔషధ ధరలను మూడింతలు పెంచాలని తాను మేక్రాన్‌ను కోరినట్టు, అయితే ఆయన తొలుత అందుకు అంగీకరించలేదని ట్రంప్ తెలిపారు. దాంతో ఫ్రాన్స్ నుంచి దిగుమతి అవుతోన్న వస్తువులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించినట్లు ఆయన వెల్లడించారు. దీంతో మేక్రాన్ తన డిమాండ్లకు అంగీకరించవలసి వచ్చిందని ట్రంప్ పేర్కొన్నారు. టారిఫ్‌ల గురించి హెచ్చరించిన తర్వాత మేక్రాన్ తనను ప్రాధేయపడ్డారని ట్రంప్ అన్నారు. ఒక ఒప్పందం కుదిరిందని, ఔషధాల ధరలను తాను కోరుకున్నంత పెంచుతానని, కానీ ఈ విషయం తమ ప్రజలకు చెప్పవద్దని మేక్రాన్ బతిమాలినట్లు ట్రంప్ తెలిపారు. ఫలితంగా, 10 డాలర్లు ఉన్న మిగతా..2లో

## నాడు ఇందిరమ్మ ధైర్యం


# నేడు మోదీ భయం

- ట్రంప్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం
- 'సార్, ప్లీజ్ మిమ్మల్ని కలవొచ్చా' అని మోదీ అడిగారట
- పాత వీడియోతో ప్రధానిపై రాహుల్ విమర్శలు



ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ తనను కలవడానికి "సార్, ప్లీజ్ నేను మిమ్మల్ని చూడొచ్చా?" అని బతిమాలినట్లుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడటంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "తేడా గమనించండి సార్ జీ!" అంటూ మోదీని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నాడు అమెరికా బెదిరింపులకు ఏమాత్రం భయపడని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎక్కడ? నేడు అమెరికా అధ్యక్షుడి ముందు చేతులు కట్టుకు నిల్చున్న నరేంద్ర మోదీ ఎక్కడ? అంటూ రాహుల్ ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన ఒక పాత వీడియోను మిగతా..2లో

## సాక్ష' దిన పత్రికపై పరువు నష్టం దావా కేసు.. మంత్రి నారా లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్



- 'సాక్ష' దినపత్రిక మీద నారా లోకేష్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసు కీలక దశకు చేరుకుంది.
- ఈ కేసులో 'సాక్ష' తరపు న్యాయవాదులు లోకేష్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు.
- విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో విచారణ జరిగింది.

విశాఖపట్నం, జనవరి 7: 'సాక్ష' దినపత్రిక మీద ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు... తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కీలక బాధ్యతలు

- ఏఐసీసీ పరిశీలకుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి నియామకం
- తమిళనాడుతో పాటు పుదుచ్చేరి ఏఐసీసీ పరిశీలకుడిగా మంత్రి
- అసోం, కేరళ, తమిళనాడు, బెంగాల్, పుదుచ్చేరిలకు పరిశీలకుల నియామకం



హైదరాబాద్: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ సంవత్సరం తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాల్లో ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అసోం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసోం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భఘేల్, డీకే శివకుమార్, బందు టిర్కి, కేరళకు సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మహమ్మద్ నిజాముద్దీన్, పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాశ్ జోషిలను నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుపై పవన్ సమీక్ష

### తీర ప్రాంత అడవులకు రక్షణ



- తీరప్రాంతాలను పర్యావరణపరంగా మరింత బలంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం
- ఆ ప్రాంతానికి మహర్దశ - రాష్ట్రంలో నోటిపై కాని మడ అడవులు 10 వేల ఎకరాల విస్తీర్ణంలో

మొదటి పేజి తరువాయి

## సాక్ష' దిన పత్రికపై పరువు నష్టం దావా కేసు..
## మంత్రి నారా లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్

పరువు నష్టం దావా కేసులో ఇవాళ క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో ఈ విచారణ సాగింది. కేసు విచారణ నిమిత్తం నిన్న విశాఖపట్నం వెళ్లిన మంత్రి నారా లోకేష్ ఇవాళ జిల్లా కోర్టుకు హాజరై, సాక్ష తరఫు న్యాయవాదులు నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌కు సమాధానమిచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఇది మూడోసారి జరిగిన క్రాస్ ఎగ్జామినేషన్ కావడం విశేషం. విచారణ అనంతరం, 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి కేసును ఈ నెల 21వ తేదీకి వాయిదా వేశారు. ఇలా ఉండగా, 2019లో 'సాక్ష' దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై లోకేష్ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సదరు కథనం తప్పులు, కుట్రతో కూడుకున్నదని, ఇది.. తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఉందని లోకేష్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇందుకు లోకేష్ రూ.75 కోట్ల పరిహారం డిమాండ్ చేస్తూ కోర్టుకెక్కారు. ఈ కేసు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. 'సాక్ష' పత్రిక యాజమాన్యం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సంబంధించినది కావడంతో మరింత ఆసక్తికరంగా మారింది. తదుపరి విచారణలో కేసు కీలక దశకు చేరుకోనుంది. కోర్టు పని మీద తాను విశాఖకు చేరుకున్న విషయాన్ని మంత్రి నారా లోకేష్ నిన్న తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. 'సాక్ష'పై పరువునష్టం కేసులో రేపు 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం విశాఖ చేరుకున్నాను. విశాఖ విమానాశ్రయానికి వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులను కలుసుకున్నాను. అనంతరం విశాఖ పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించాను. అందరితో కలిసి ఫోటోలు దిగాను.' అని సదరు ఫొటోలను కూడా లోకేష్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడు తనను
## ప్రాధేయపడ్డారంటూ ట్రంప్ హేళన

ఒక మందు బిళ్లను ఫ్రాన్స్ 30 డాలర్లకు పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఫ్రాన్స్ ఔషధాల ధరలు తక్కువగా ఉండటంతో అమెరికాలో వాటి విక్రయం ఎక్కువగా జరిగేదని, దీనివల్ల అమెరికా కంపెనీలకు నష్టం వాటిల్లేదని తెలుస్తోంది. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ఫ్రాన్స్ ధరలు పెంచడంతో అమెరికాలోని స్థానిక కంపెనీలకు డిమాండ్ పెరిగినట్లు నిపుణులు భావిస్తున్నారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలపై మేక్రాన్ లేదా ఫ్రాన్స్ ప్రభుత్వం ఇంకా స్పందించాల్సి ఉంది.

## ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూనివర్సిటీ
## భూములను టార్గెట్ చేస్తోంది

ఈ ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ఈ ప్రక్రియలో 60 ఏళ్లుగా విలువైన జన్యువనరులు , పరిశోధనలతో ఉన్న ఔషధ, సుగంధ మొక్కల పరిశోధనా కేంద్రానికి చెందిన 60 ఎకరాలు పూర్తిగా నాశనం అయ్యాయని ఆరోపిచారు. ఆ తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (ౡజఖ)కి చెందిన 400 ఎకరాలపై ప్రభుత్వం కన్నేసిందని ఈ క్రమంలో అటవీ భూమి దెబ్బతినడంతో పాటు జీవవైవిధ్యానికి అంతరించిపోతున్న వన్యప్రాణులకు ముప్పు ఏర్పడిందన్నారు.

### కాంగ్రెస్, బీజేపీలది అక్రమ బంధం.. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్

తాజాగా ఇప్పుడు ప్రభుత్వం మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ కి చెందిన 50 ఎకరాల భూమిపై కన్నేసిందని ఇవన్నీ వేర్వేరు ఘటనలు కావని విద్యాసంస్థలపై జరుగుతున్న వ్యవస్థ బద్ధమైన దాడికి ఇవి నిదర్శనాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విశ్వవిద్యాలయాలు, పరిశోధనలు, విద్యార్థుల పట్ల వ్యతిరేకంగా ఉందా? విద్య, ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ కోసం కేటాయించిన భూమిని ఎందుకు వ్యర్థమని భావిస్తున్నారని నిలదీశారు. యూనివర్సిటీ భూముల విషయంలో ప్రభుత్వ చర్యలు సిగ్గుచేటని తెలంగాణ భవిష్యత్తును నిర్మించాల్సిన ప్రభుత్వం జ్ఞానాన్ని నిర్మించకుండా, దాన్ని బుల్డోజర్లతో కూల్చడంలోనే ఆసక్తి చూపుతోందని దుయ్యబట్టారు.

## మోదీని ట్రంప్ కిడ్నాప్ చేస్తారా
## అన్న కాంగ్రెస్ నేత.. బీజేపీ స్పందన

ట్రంప్ మన ప్రధాని మోదీని కూడా కిడ్నాప్ చేస్తారా అని అడిగారు. అమెరికా తన ప్రయోజనాల కోసం ఏ దేశ నాయకుడినైనా లక్ష్యం చేసుకోవచ్చని, అది మన దేశ స్వాతంత్ర్యానికి ప్రమాదమని చవాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడ్డారు. ఇది ప్రధాని మోదీని కించపరచడమే కాదు, భారత్ ప్రజాస్వామ్యాన్ని, దేశ ప్రతిష్టను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ ఒక బలమైన రాజ్యమని, వెనిజువెలా వంటి చిన్న దేశంతో పోల్చడం మూర?త్వమని అన్నారు. మరోవైపు, కాంగ్రెస్ వర్గాలు మాత్రం చవాన్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నాయి. అమెరికా దూకుడు విధానాన్ని మాత్రమే చవాన్ హెచ్చరిస్తున్నారని, ప్రధానిని ఉద్దేశపూర్వకంగా అనలేదని. ట్రంప్–మోదీ మధ్య మంచి స్నేహం ఉన్నా, ఇలాంటి వ్యాఖ్యలు రెండు దేశాల దౌత్య సంబంధాలకు ఇబ్బంది కలిగించవచ్చని నిపుణులు అంటున్నారు.

## వీధి కుక్కల కేసు విచారణలో సుప్రీం కీలక వ్యాఖ్యలు

వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హోంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది. ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధుల్లో, స్కూళ్లు, విద్యాసంస్థల చుట్టుపక్కల కుక్కలు సంచరించాల్సిన అవసరం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. వీధుల్లో సంచరించే ప్రతీ కుక్క మనుషులను కరవకపోవచ్చు కానీ రోడ్లపై అవి అడ్డదిడ్డంగా పరుగులు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మాత్రం ఉందని ధర్మాసనం పేర్కొంది.

## సంక్రాంతి వేళ ప్రయాణికులకు తీపికబురు..
## అదనంగా 8 ప్రత్యేక రైళ్లు


సంక్రాంతి పండుగ వేళ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకున్నది.

సంక్రాంతి పండుగ వేళ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 8 అదనపు ప్రత్యేక రైళ్లను నడపాలని డిసైడ్ అయ్యారు. ఈ రైళ్లు హైదరాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్, విజయవాడ మధ్య అందుబాటులో ఉంటాయని రైల్వే శాఖ అధికారులు పేర్కొన్నారు. అందులో ట్రైన్ నెంబర్ 07469 హైదరాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వెళ్లే రైలును మొత్తం నాలుగు ట్రిప్పులు నడుపనున్నారు. జనవరి 9, 10 తేదీల్లో (శుక్ర, శనివారాల్లో) ఉదయం 07:55 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 02.15 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఇక ట్రైన్ నెంబర్ 07470 సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు జనవరి 9, 18 తేదీల్లో (శుక్ర, ఆదివారాల్లో) మధ్యాహ్నం 15:15 గంటలకు బయలుదేరి రాత్రి 10:20 గంటలకు చేరుకుంటుంది. ఈ ట్రైన్ సికింద్రాబాద్, చర్లపల్లి, భువనగిరి, ఆలేరు, జనగాం, ఘన్‌పూర్, కాజీపేట, ఉప్పల్, జమ్మికుంట, ఓదెల, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి ఆసిఫాబాద్ రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.

### రైతుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేరుస్తాం : బండారు దత్తాత్రేయ

ఇక ట్రైన్ నెంబర్ 07471 హైదరాబాద్ నుంచి విజయవాడ రైలును మొత్త నాలుగు ట్రిప్పులు నడుపనున్నారు. జనవరి 9, 10 తేదీల్లో (శుక్ర, శనివారాల్లో) ఉదయం 06:10 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 01:40 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుంది. అదేవిధంగా ట్రైన్ నెంబర్ 07472 విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే రైలు జనవరి 9, 18 తేదీల్లో (శుక్ర, ఆదివారాల్లో) మధ్యాహ్నం 02:40 గంటలకు బయలుదేరి రాత్రి 10:35 గంటలకు గమ్య స్థానానికి చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, చర్లపల్లి, జనగాం, ఘన్‌పూర్, కాజీపేట, వరంగల్, నెక్కొండ, కేసముద్రం, మానుకోట (మహబూబాబాద్), డోర్నకల్, ఖమ్మం, మధిర రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.

## భావోద్వేగాలతో ఆటలొద్దు - నదీజలాలపై తెలంగాణ రాజకీయాలు చేయొద్దు




అదనంగా రూ.1000 కోట్లు ఖర్చవుతోంది. కొత్త దయాఫ్రం వాల్ కట్టాలని నిపుణులు సూచించారు. భవిష్యత్తులో వచ్చే విపత్తులు దృష్టిలో ఉంచుకునే కొత్త దయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15 కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తున్నాం. మెయిన్ డ్యామ్‌లోని ఈసీఆర్ఎఫ్–1 పూర్తి చేశాం. ఎస్‌సీఆర్ఎఫ్ గ్యాప్–2 వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ ప్రక్రియ పూర్తి చేస్తున్నాం."– చంద్రబాబు, ముఖ్యమంత్రి హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమ: పట్టిసీమ ఎత్తిపోతలను ఏడాది వ్యవధిలో పూర్తి చేశామని ఈ పట్టిసీమ వల్ల కృష్ణా డెల్టాలో సమయానికి పంటలు వేయగలిగామని సీఎం అన్నారు. శ్రీశైలంలో నీళ్లు పొదుపు చేసి రాయలసీమకు నీరివ్వగలిగామని అలానే రాయలసీమలో గొల్లపల్లి కట్టి కియా మోటార్స్ తెచ్చామని చెప్పారు. పండ్లతోటలు ఎక్కువ పండుతున్న రాష్ట్రంగా మనం మారామని హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తున్నట్లు వెల్లడించారు. గతంలో ప్రతి సోమవారం రోజు పోలవరంపై సమీక్ష చేశనని సీఎం చంద్రబాబు అన్నారు. ఆ పనుల వల్లే అనుకూలంగా హైదరాబాద్?: రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నానని సీఎం చెప్పారు. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించనని ఆర్డీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చామని వెల్లడించారు. గతంలో హైదరాబాద్‌లో వారానికి ఒకసారి నీరు వచ్చేవి. సాగర్ నుంచి నీళ్లు తెచ్చి హైదరాబాద్‌కు ఇచ్చామని అన్నారు. మేం చేసిన పనుల వల్ల హైదరాబాద్ అన్నింటికీ అనుకూలంగా ఉందని, ప్రస్తుతం దేశంలోనే అత్యంత జీవన అనుకూల నగరంగా హైదరాబాద్ మారిందని స్పష్టం చేశారు. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని, అలాంటిది పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని చెప్పారు. మిగిలిన నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చని పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలని చంద్రబాబు కోరారు.


## గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుపై పవన్ సమీక్ష

మొదటి పేజి తరువాయి

అమరావతి : గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) ప్రస్తుతం ప్రపంచాన్నంతటిని భయభ్రాంతులకు గురి చేస్తోంది. దీనివల్ల సముద్ర మట్టాలు పెరిగి తీరప్రాంతంలో ఉన్న గ్రామాలు ప్రమాదంలో పడుతున్నాయి. తుపానుల వేళ అలలు విరుచుకుపడి ఇళ్లు, భూములు, ఆస్తులు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ ప్రకృతి విపత్తుల నుంచి రక్షణ కోసం ప్రభుత్వం తీర ప్రాంతాల వెంబడి "గ్రేట్ గ్రీన్ వాలు కార్యక్రమాన్ని చేపట్టింది. 50 శాతం వరకు గ్రీన్‌కవర్ : రాష్ట్రంలో తీర ప్రాంత అడవుల సంరక్షణ, ఆక్రమణల నిరోధానికి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'గ్రేట్ గ్రీన్‌వాల్, 50 శాతం వరకు గ్రీన్‌కవర్' ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుళ్లాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ నెలాఖరులోగా మార్గసూచీ సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. తీరం వెంబడి ఉన్న మొక్కలకు భద్రత కల్పించడంతోపాటు అటవీ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూసే బాధ్యతను తీర ప్రాంత నివాసిత ప్రజలకు అప్పగించాలని నిర్దేశించారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం : సచివాలయంలో మంగళవారం అటవీశాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతాన్ని మొత్తం పచ్చదనంతో నింపాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు వ్యక్తిగతంగా నిర్దేశించిన లక్ష్యల్లో ఒకటని పవన్?కల్యాణ్? పేర్కొన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖలతో దీన్ని సాధించే విధంగా కార్యదళాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. తీరప్రాంతాలను పర్యావరణపరంగా మరింత బలంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. అంతేకాకుండా, రాబోయే తరాలకు సహజ వనరులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడటం కూడా ఈ ప్రాజెక్ట్? ఉద్దేశం అని తెలిపారు. ఈ గ్రీన్ బెల్ట్ ఏర్పాటుతో తీరప్రాంతాలు మరింత సురక్షితంగా మారతాయని పేర్కొన్నారు. తుపాన్‌అల తో పాటు తీర ప్రాంతాల్లో కోతలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి కూడా ప్రజలను, భూభాగాన్ని రక్షించడంలో ఈ ప్రాజెక్ట్ కీలకంగా ఉంటుందన్నారు. తీరప్రాంత గ్రామాలు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలకు గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ ఒక దీర్ఘకాలిక పరిష్కారమన్నారు. ఈ ప్రాజెక్ట్ అమలులో నిపుణుల సలహాలను, శాస్త్రీయ విధానాలను పాటించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ కేవలం పర్యావరణాన్ని సంరక్షించడమే కాకుండా, జీవవైవిధ్యాన్ని వృద్ధి చేయడంలోనూ, స్థానిక ప్రజలకు కొత్త ఉపాధి మార్గాలను చూపించడంలోనూ సహాయపడుతుందని తెలిపారు. ఆయన చెప్పిన ముఖ్యాంశాలివి.

### ముఖ్యాంశాలు :

తీరప్రాంతం మొత్తాన్ని 5 కిలోమీటర్ల వెడల్పున మొత్తం పచ్చదనంతో నింపేయాలి. సరుగుడు, మడ, తాటి మొక్కలు వంటివి నాటాలి. అందులో అటవీశాఖ పరిధిలో ఎంతుంది? సీఆర్‌జడ్ పరిధిలోని భూ విస్తీర్ణమెంత? ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల చేతుల్లో ఉన్న



భూమి ఎంత అనేదానిపై మొదట అధ్యయనం చేయాలి. 50% గ్రీన్‌కవర్ పెంచడంలో సంబంధిత శాఖలన్నింటినీ దీనిలో భాగస్వాములను చేయాలి. మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలి. కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇతర శాఖలను కూడా సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాలి. మూడు దశల్లో గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రాజెక్టును ముందుకు తీసుళ్లాలి. మొదటిదశలో కోస్తా ప్రాంతానికి ఆనుకుని ఉండే ప్రాంతం, రెండోదశలో తీరప్రాంతానికి ఆనుకుని ఉండే రహదారులు, కాలువలు, డొంకల వెంబడి ప్రాంతాలు. చివరి దశలో రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ భూముల్లో మొక్కలు పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. "రాష్ట్ర వ్యాప్తంగా నోటిఫై కాని మడ అడవులు 10 వేల ఎకరాల వరకు విస్తీర్ణంలో ఉన్నట్లు శాటిలైట్ ద్వారా గుర్తించాం. వీటిని కూడా నోటిఫై చేసి అటవీ శాఖకు అప్పగించేలా చర్యలు

## నాడు ఇందిరమ్మ ధైర్యం- నేడు మోదీ భయం

మొదటి పేజి తరువాయి



షేర్ చేసి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

### ట్రంప్ ఏమన్నారంటే?

అసలు ఈ వివాదానికి కారణం మంగళవారం ట్రంప్ చేసిన వ్యాఖ్యలే. హౌస్ జీఓపీ రిట్రీట్‌లో ట్రంప్ మాట్లాడుతూ, భారత్‌పై, మోదీపై సంచలన కామెంట్స్ చేశారు. "భారత్, రష్యా నుంచి ఆయిల్ కొంటోంది. అందుకే మేం వారిపై భారీగా పన్నులు వేశాం. ఆ పన్నుల వల్ల ప్రధాని మోదీ నాపై అంత సంతోషంగా లేరు" అని ట్రంప్ అన్నారు. అంతటితో ఆగకుండా, "మోదీ నన్ను చూడటానికి వచ్చారు. 'సార్, నేను మిమ్మల్ని కలవొచ్చా ప్లీజ్' అని అడిగారు. నేను సరే అన్నాను" అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఒక దేశ ప్రధానిని ట్రంప్ ఇలా చులకన చేసి మాట్లాడటం ప్రతిపక్షాలకు ఆగ్రహం తెప్పించింది.

### ఇందిరమ్మకు, మోదీకి తేడా ఇదే

రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ 1971 నాటి పరిస్థితులను గుర్తుచేశారు. గతంలో తాను మాట్లాడిన ఒక వీడియో క్లిప్‌ను ఆయన పోస్ట్ చేశారు. "1971 యుద్ధ సమయంలో అమెరికా మనల్ని తీవ్రంగా బెదిరించింది. ఏకంగా తన 7వ నౌకాదళాన్ని భారత్‌పైకి పంపింది. అయినా అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. కొంచెం కూడా భయపడలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి ఏంటి? ట్రంప్ ఒక్క మాట అనగానే మోదీ వణికిపోయారు. లొంగిపోయారు. ఇందిరమ్మ ధైర్యానికి, ఇప్పటి మోదీ భయానికి ఉన్న తేడా ఇదే" అని రాహుల్ ఆ వీడియోలో పేర్కొన్నారు.

### కౌగిలింతల వల్ల ఏం వచ్చింది?

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ప్రధానిపై సెటైర్లు వేశారు. "గతంలో 'నమస్తే ట్రంప్' అన్నారు. అమెరికా వెళ్లి 'హౌడీ మోదీ' అన్నారు. 'డొనాల్డ్ భాయ్' అంటూ బలవంతపు కౌగిలింతలు ఇచ్చారు. ఇన్ని చేసినా చివరకు మిగిలిందేంటి? ఇప్పుడు ట్రంప్ మన ప్రధానిని 'సార్, ప్లీజ్' అని అడిగించుకునే స్థాయికి దిగజార్చారు" అని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకోవడం వల్ల దేశానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు.

### పన్నుల మోత, అపాచీ లేట్

ట్రంప్ కేవలం మాటలతోనే కాదు, చేతల్లోనూ భారత్‌పై కఠినంగా ఉన్నారు. భారత్, రష్యా ఆయిల్ కొంటున్నందుకు గాను, అమెరికా ఏకంగా 50 శాతం పన్నులు విధించింది. ఇందులో 25 శాతం పన్నులు కేవలం చమురు కొనుగోళ్ల కోసమేనని ట్రంప్ స్పష్టం చేశారు. అలాగే అపాచీ హెలికాప్టర్ల అంశాన్ని కూడా ట్రంప్ ప్రస్తావించారు. "భారత్ 68 అపాచీ హెలికాప్టర్ల కోసం ఐదేళ్లుగా ఎదురుచూస్తోందని నాకు చెప్పారు. ఇప్పుడు మేం దాన్ని మారుస్తున్నాం" అని తెలిపారు. మొత్తానికి అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ వార్‌ను రాజేశాయి. ప్రధాని గౌరవాన్ని ట్రంప్ తగ్గించారంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు

## నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్- ఉగ్రవాదంపై పోరు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చలు

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో నెతన్యాహు, ఇజ్రాయెల్ దేశ ప్రజలకు ప్రధాని మోదీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ఇద్దరు నాయకులు కూడా తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. "నా స్నేహితుడు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్ లో మాట్లాడాను. ఆయనకు, ఇజ్రాయెల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉంది. రాబోయే కాలంలో భారత్–ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం గురించి మేము చర్చించాం. ప్రాంతీయ పరిస్థితులపై పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నాం. ఉగ్రవాదాన్ని మరింత దృఢ సంకల్పంతో ఎదుర్కోవాలనే మా ఉమ్మడి సంకల్పాన్ని పునరుద్ఘాటించాం." అని మోదీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

### ఇరుదేశాల మధ్య బలమైన సంబంధాలు

భారత్– ఇజ్రాయెల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఇటీవలి కాలంలో మరింత బలోపేతమయ్యాయి. గాజాపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేపట్టిన చర్యలకు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమైన వేళ దిల్లీ నెతన్యాహు, ఆయన ప్రభుత్వానికి మద్దతుగా నిలిచింది. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ గతేడాది నవంబర్ లో ఇజ్రాయెల్‌లో పర్యటించారు. అక్కడ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్చలు జరిపారు.

ఇజ్రాయెల్ జైశంకర్ పర్యటన

గతేడాది డిసెంబర్ 17న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇజ్రాయెల్ లో పర్యటించారు. జెరూసలేంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును కలిశారు. ఈ క్రమంలో సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ, నైపుణ్యాలు, ప్రతిభ, కనెక్టివిటీ, భద్రత సహా అనేక రంగాల్లో భారత్, ఇజ్రాయెల్ మధ్య సహకారాన్ని పెంచుకోవడం గురించి చర్చించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ ను కూడా జైశంకర్ కలిశారు. అక్కడ ఇరువురు భారత్–ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్యం, దాని నిరంతర పురోగతిని సమీక్షించారు.

### మోదీకి నెతన్యాహు ఫోన్ కాల్

అలాగే గతేడాది డిసెంబర్ 10న ప్రధాని మోదీకి నెతన్యాహు నుంచి ఫోన్ కాల్ వచ్చింది. అమెరికా రూపొందించిన గాజా కాల్పుల విరమణ ప్రణాళిక సహా ద్వైపాక్షిక సహకారం, ప్రాంతీయ పరిణామాలను సమీక్షించడానికి ప్రధాని మోదీకి నెతన్యాహు ఫోన్ చేశారు. ఈ క్రమంలో మోదీ, నెతన్యాహు ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం స్థిరంగా ముందుకు సాగడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పరస్పర ప్రయోజనం కోసం కీలక రంగాల్లో సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని నిర్ణయించారు. అలాగే మోదీ, నెతన్యాహు పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఇండియా–ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే మార్గాల గురించి చర్చించారు. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు గురించి మాట్లాడుకున్నారు.

మోదీ, నెతన్యాహు మధ్య స్నేహబంధం

ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య యుద్ధం ముగింపునకు శాంతి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఆ సమయంలో హమాస్‌తో ఒప్పందానికి సంబంధించి చర్చించేందుకు ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్ భేటీ జరుగుతోంది. ఈ మీటింగ్ కు నెతన్యాహు సహా పలు కీలక అధికారులు హాజరయ్యారు. అంతలోనే భారత ప్రధాని మోదీ నుంచి నెతన్యాహుకు ఫోన్ కాల్ వచ్చింది. నెతన్యాహు వెంటనే సమావేశాన్ని తాత్కాలికంగా ఆపి మరీ మోదీతో కాసేపు సంభాషించారు. అంతలా మోదీ– నెతన్యాహు మధ్య మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

బెంజమిన్ నెతన్యాహు భారత పర్యటన వాయిదా!

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గతేడాది చివర్లో భారత్ పర్యటనకు రావాల్సి ఉంది. అయితే పలు కారణాల వల్ల ఆయన ఆ టూర్ ను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. చివరిసారిగా 2018లో నెతన్యాహు ఇండియాకు వచ్చారు. 2025లో మరోసారి పర్యటించాలనుకున్నారు. కాగా అది పలుమార్లు వాయిదా పడింది. ఈ ఏడాది ఆయన భారత్ లో పర్యటించనున్నట్లు సమాచారం. 2017లో భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ లో పర్యటించారు. ఆ తర్వాత నెతన్యాహు భారత్‌లో పర్యటించారు. మోదీ– నెతన్యాహుల మధ్య మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

## గ్రూప్-2 తీర్పు చరిత్రాత్మకం..

ఎన్నో రోజులుగా తీర్పు కోసం ఎదురుచూస్తున్న గ్రూప్ఉ2 అభ్యర్థుల ఉత్కంఠకు గత మంగళవారం నాడు తెరపడింది. గ్రూప్ఉ2 నోటిఫికేషన్‌లో రిజర్వేషన్ అంశాల్లో తప్పులు ఉన్నాయంటూ, నోటిఫికేషన్ రద్దు కోరుతూ దాఖలైన అన్ని వ్యాజ్యాలను కొట్టివేస్తూ జస్టిస్ న్యాపతి విజయ్ గారి ధర్మాసనం ఇచ్చిన తీర్పు అభ్యర్థులకు శుభపరిణామం. ఈ తీర్పు, తమకు సంబంధం లేకపోయినా అనవసరంగా కేసులు వేస్తూ నియామక ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలని ప్రయత్నించే వారికి చెంపపెట్టు లాంటిదిగా మారింది. 2023 డిసెంబర్‌లో జారీ చేసిన గ్రూప్ఉ2 నోటిఫికేషన్ మొదటి నుంచీ అనేక అడ్డంకులను ఎదుర్కొంది. 2024 ఫిబ్రవరి 25న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు దాదాపు 4.70 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే ప్రిలిమ్స్‌కు ముందే నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని ఒక వ్యాజ్యం దాఖలవడం గమనార్హం. ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రం కఠినంగా ఉందని అభ్యర్థులు వినతిపత్రాలు ఇవ్వడంతో, ఎపిపియస్సి 1100 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేసింది. దీని ఫలితంగా 150 మార్కుల్లో కేవలం 18 మార్కులు వచ్చిన అభ్యర్థులు కూడా మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇది ఎపిపియస్సి చేసిన పెద్ద విధానపరమైన పొరపాటుగా భావించవచ్చు. తరువాత ప్రభుత్వం మారడం, అప్పటి చైర్మన్ గౌతమ్ సవాంగ్ రాజీనామా చేయడం వల్ల ఏర్పడిన ఖాళీ కారణంగా నియామక ప్రక్రియ పూర్తిగా స్తంభించింది. మెయిన్స్ పరీక్ష తేదీలు రెండుసార్లు మారడం, ఫిబ్రవరిలో జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి గారు పరీక్ష వాయిదాకు నిరాకరిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ దశలో "నోటిఫికేషన్‌లో తప్పులు ఉన్నాయి, ఇది నిలబడదు" అంటూ సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందిన పుకార్ల వల్ల అభ్యర్థులు తీవ్రంగా అయోమయానికి గురై, మెయిన్స్ పరీక్షకు ముందు రోడ్డెక్కాల్సి వచ్చింది. విచారణ జరిపిన న్యాయమూర్తి నోటిఫికేషన్‌పై ఎక్కడా అభ్యంతరం వ్యక్తం చేయలేదు. కానీ అనామకుల ప్రసంగాలు, పోస్టులు నమ్మి తప్పుదోవ పట్టడం అత్యంత విచారకరం.

అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!

కేసులతో అడ్డుకునే ప్రయత్నాలు గ్రూప్ఉ2 నోటిఫికేషన్‌పై మొత్తం 11 కేసులు నమోదయ్యాయి. వాటిలో తొమ్మిది కేసులు మెయిన్స్ పరీక్ష పూర్తయిన తరువాత, నోటిఫికేషన్ రద్దు కోరుతూ దాఖలయ్యాయి. 2023 డిసెంబర్‌లో జారీ చేసిన నోటిఫికేషన్‌లో తప్పులున్నాయంటూ, పరీక్షలన్నీ పూర్తయ్యాక 2025 మార్చిలో కేసులు వేయడం హాస్యాస్పదమే. తప్పులు ఉంటే సరిదిద్దాలని కోరాలి. కానీ ఉన్నపళంగా నోటిఫికేషన్‌ను రద్దు చేయమని ప్రతి పిటిషన్‌లో అడగడం ఎంతవరకు సమంజసం? దీనిపై ఇప్పటికైనా సంబంధిత పిటిషనర్లు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. "ఎన్ని కేసులు వేస్తే అంత లాభం" అనే భావన ఈ సందర్భంలో పూర్తిగా బూమరాంగ్ అయింది. పద్మవ్యూహాల పేరుతో పెద్ద సంఖ్యలో కేసులు దాఖలు చేసి, ఏదో ఒక విధంగా స్టే తెచ్చి నోటిఫికేషన్‌ను ఇరుకున పెట్టాలని చూసిన ప్రయత్నాలను ఇంప్లీడ్ పిటిషన్ల ద్వారా అడ్డుకోవడం సాధ్యమైంది. ఈ తీర్పు నియామక ప్రక్రియల విషయంలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది. తమకు సంబంధం లేకపోయినా, లాభం ఉండదని తెలిసినా కేసులు వేసి డబ్బులు దండుకోవాలని చూసే వారి ఆటలను అడ్డుకునే దిశగా ఇది ఒక కీలక అడుగు.

## గ్రామ అభివృద్దే తమ లక్ష్యంసర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



**వెల్దండ,జనవరి,08(జనసముద్రం న్యూస్):**
గ్రామ అభివృద్దే తమ దేయమని గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 9 వార్డు మెంబెర్ ముదిగొండ కవిత రమేష్ లతో కలిసి పర్యటించారు.
ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న ముళ్ల చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి లో ముందుకు నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ ఎర్ర శీను ముదిరాజ్, పురుషోత్తమా చారి, పుల్లయ్య, క్రిస్టల్, మట్ట నాగేశ్వర్ గౌడ్, గోసుల కొండలు, ఖలీల్,తరుణ్,మట్ట భరత్ గౌడ్,వేణు కుమార్ ,రామకృష్ణ,నాగార్జున గౌడ్,పంచాయతీ కార్యదర్శి గిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర మండల తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తొండలగోపవరం సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 07:**
,మధిర మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు గారిని నూతనంగా గెలిచిన తొండల గోపవరం సర్పంచ్ షేక్ ఖన్నం సాహెబ్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి సహకారంతో తొండల గోపవరం గ్రామ పంచాయతీని అభివృద్ధి పరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ నరేడ్ల వెంకట రెడ్డి వాసిరెడ్డి రవికుమార్ మామిల్ల నరేష్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జనసముద్రం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ బచ్చల కూర శ్రీనివాసులు



**వెల్దండ,జనవరి,08(జనసముద్రం న్యూస్):**
జనసముద్రం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ని చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది, అనంతరం సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ అక్షరం సాక్షిగా ప్రజల పక్షంగా వాస్తవిక వార్తలను పచ్చురిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వార్త కథనాలను అందిస్తున్న జనసముద్రం దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు,ఈ కార్యక్రమంలో జనసముద్రం రిపోర్టర్ కేశమోని జంగయ్య, ఉప సర్పంచ్ కొండల్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అలీలుద్దీన్,లక్ష్మయ్య, బాలకృష్ణ,వెంకటయ్య,రమేష్, బాలయ్య,జగన్, తదితరులు పాల్గొన్నారు

## వినాయక్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మైనంపల్లి



**మేడ్చల్ మల్కాజిగిరి,07 జనవరి జనసముద్రం న్యూస్,**
మల్కాజిగిరి నియోజకవర్గం, వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గుడ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ యూసుఫ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా జనవరి 10న మైనంపల్లి పుట్టినరోజు సందర్భంగా, మంగళవారం మైనంపల్లి పుట్టినరోజు జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి,బీ–బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్,జీఎన్‌వీ సతీష్ కుమార్, ఎస్.ఆర్. ప్రసాద్,పిట్టల నాగరాజు, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, సత్యమూర్తి, సంతోష్,రాందాస్ ముదిరాజ్, బాల్ రాజ్ యాదవ్,ఆగమయ్య, ఆశా, రోజా రమణి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 252 సవరించాలి

### తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి టియుడబ్ల్యూజే హెచ్ 143 వినతి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జనవరి 7**
మహబూబాబాద్ జిల్లా లో జర్నలిస్టుల గుర్తింపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో నెంబర్ 252 ను అశాస్త్రీయంగా తీసుకురావడంతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టీ యుడబ్ల్యూజే. హెచ్ -143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య కో కన్వీనర్ గాడి పెల్లి శేఖర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి కి బుధవారం వినతి పత్రం సమర్పించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం జర్నలిస్టులకు రెండు రకాల కార్డులు మంజూరు చేయడం సరైంది కాదన్నారు.
రిపోర్టర్ అక్రిడేషన్ కార్డులు, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డులు ఇవ్వాలని జీవో నెంబర్ 252 సవరించి పాత పద్ధతిలో కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హనుమండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి రాజకుమార్, గుంటి శ్రీధర్, సీనియర్ జర్నలిస్టులు చందర్, అంబాల కుమార్, వెంకటేశ్వర్లు, యాకయ్య, జాకీర్ హుస్సేన్, ఆలీం పాషా, పసునూరి యాకయ్య, నవీన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం లో మహిళలతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- ముగ్గుల పోటీల విజేతలకు సన్మానం
- ఇంద్రానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్



**ఎల్కతుర్తి జనవరి 07 (జనసముద్రం):**
ఎల్కతుర్తి మండలం ఇంద్రానగర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలను గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ శాల్వాలతో సన్మానించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన సాతూరి ప్రవళిక, గంగారపు రవళి, కడారి నవ్య శ్రీ, కడారి నవ్య, దాసరపు మరియాలకు బహుమతులను అందజేశారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
మహిళల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానోదోహదపడతాయని మహిళలనుప్రోత్సహించడం ద్వారా గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ తో పాటు ఉప సర్పంచ్ కోరే లావణ్య, వార్డు సభ్యులు కడారి సుధాకర్, నక్క రాకేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి గబ్బెట స్వామి, వివో అధ్యక్షురాలు గొర్రె శ్రీలత, వివో ఏ తాడూరి సుమలత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు

### ఫుడ్ కమిటీ లో జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడి




**జనసముద్రం న్యూస్, కోహెడ,**
**జనవరి 7: (కోహెడ ప్రసాదరావు)**
సురక్షితమైన, నాణ్యమైన ఆహారం ప్రజలకు అందేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సురక్షితమైన మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలలో పనిచేసే వంట వారికి, చిన్న పిల్లలకు ఆహారం అందించే అంగన్వాడి కార్యకర్తలకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
పాఠశాలలలో మధ్యాహ్న భోజనం అందించే వారికి, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సదస్సులను నిర్వహించాలని సూచించారు.
జిల్లావ్యాప్తంగా గల హోటల్స్, రెస్టారెంట్లు ఇతర ఆహార వ్యాపారులు విధిగా అనుమతులు పొంది నియమ నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. తనిఖీలలో భాగంగా నిత్యవసర పాలు, నూనెలు ఇతర పదార్థాలు తప్పనిసరిగా క్షుణ్ణంగా తనిఖీ చేసి వారి మీద శాఖ పరిరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి ద్వారా ఇంకా ఎక్కువమందికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆహారం చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నందున అధికారులు, ఆహార వ్యాపారులు ఇతర సంస్థలు నియమ నిబంధనలు పాటించి మంచి సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్టీవో రామ్మూర్తి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పి.అమృత శ్రీ. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఫుడ్ సేఫ్టీ అధికారి జయరాం, జిల్లా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులే కాదు ప్రోత్సహించిన వారు, పాల్గొన్నవారు, పురోహితులు కుడా శిక్షార్హులు:

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జనవరి 7**
మహాబూబాబాద్ జిల్లా లోబాల్య వివాహం అనే నేరానికి పాల్పడితే, తల్లిదండ్రులే కాదు ప్రోత్సహించిన వారు, పాల్గొన్నవారు మరియు వివాహం జరిపించిన వారు కూడా శిక్షార్హులేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు వివరించారు. మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో
బుధవారం మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోబాల్యవివాహాలు వాటి దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమం లో పాల్గొన్న అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజకృష్ణ మాట్లాడుతూ..




బాల్య వివాహ నిషేధ చట్టం -2006 ప్రకారం అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండకముందే వివాహం చేస్తే రెండేళ్ల కారాగార శిక్ష, రూ.1 లక్ష జరిమానా లేదా రెండూ ఎదుర్కొంటారని తెలిపారు.అనంతరం సీనియర్ అడ్వకేట్ చెన్నమల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి చైల్డ్‌హెల్ప్ లైన్ నెంబర్ 1098 తెల్సి ఉండాలన్నారు. బాల్యవివాహం జరుగుతున్నట్లు దృష్టికి వచ్చినపుడు కానీ, పిల్లలు లైంగికంగా వేధింపులు గురవుతున్నట్లు గుర్తించిన కానీ, పిల్లల అక్రమ రవాణా గురించి కానీ 1098 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుచేయడంలోసంకోచించవద్దనిఫిర్యాదుదారుల వివరాలు గొప్యంగా ఉంచబడుతుయన్నారు.ఇతర న్యాయ పరమైన సలహాలు, సహాయం కొరకు నల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100, ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. అనంతరం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చట్టాలపై మాట్లాడిన విద్యార్థిని లను అభినందించి బహుమతి అందించారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు పాల్గొన్నారు.

## జనవరి 21న బకాయిల సాధన కోసం హైదరాబాద్ ఆర్టీసీబస్ భవన్ వద్ద బైటాయింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జనవరి 7:**
మహబూబాబాద్ డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల డిపో కమిటీ సమావేశం ఈరోజు ఎన్టీఆర్ స్టేడియంలో మాచర్ల సుధాకర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్యంగా విశ్రాంత ఉద్యోగులకు ఆర్టీసీ నుండి రావలసిన బకాయిల సాధన కోసం అందరూ ఐకమత్యంగా పోరాటం చేయాలని తీర్మానం చేశారు. ముఖ్యంగా ఆర్పిఎస్ 2017 ఏరియర్స్, గ్రాజుటీ మరియు లీవ్ ఎన్కాష్మెంట్, డిఫరెన్సులు, ఈ మధ్యకాలంలో రిటైర్ అయిన వారందరికీ రావలసిన గ్రాజిటీ మరియు ఎస్ ఆర్ బి ఎస్ ,సబట్ సెటిల్మెంట్లు చెల్లించక రిటైర్ అయిన ఉద్యోగులందరూ పెన్షన్ లేక గతంలో చేసిన అప్పులు తీర్చడానికి రావాల్సిన బకాయిల కోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి ముఖ్యంగా పిల్లల పెండ్లిలు, అనారోగ్య కారణాలకు అయిన ఖర్చులను భరించాలంటే బకాయిలు రావాల్సి ఉందని అట్టి బకాయిల సాధన కోసం జనవరి 21 రోజున హైదరాబాదులో జరిగే బస్ భవన్ వద్ద బైటాయింపు కార్యక్రమానికిమహబూబాబాద్ నుంచి ఎక్కువమంది తరలి వెళ్లాలని మరియు అట్టి కార్యక్రమం విజయవంతం కోసం 17 జనవరి రోజున మైబాద్ డిపో ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి సమస్యల విజ్ఞాపన పత్రాన్ని డిపో మేనేజర్కు అందించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మైబాద్ డిపోలో ఉన్నటువంటి రిటైర్మెంట్ ఉద్యోగులు అందరు కూడా అట్టి కార్యక్రమానికి రావాలని, బకాయిలు సాధించేవరకు పోరాటం చేయాలని రాష్ట్ర నాయకులు పట్టాభి లక్ష్మయ్య కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో రీజినల్ నాయకులు గూడెల్లి బిక్షపతి, ట్రెజరర్ ఎండి రంజాన్, సాదిక్, బొమ్మిశెట్టి వెంకన్న, బడేటి గురుమూర్తి, అగ్గిమల్ల వీరాచారి, సిహెచ్ వెంకన్న, జగన్మోహన్, సురేంద్ర చారి,కే. ఎన్ . రావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికారం పార్టీ మండల అధ్యక్షులు అల్లపు ప్రశాంత్ ఆధ్వర్యంలో నాయబ్ తహసిల్దార్‌కు వినతిపత్రం

### బీసీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే అమలు చేయాలి

**ఎల్కతుర్తి జనవరి 07(జనసముద్రం) :**
తెలంగాణ రాజ్యాధికారం పార్టీ సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు బుధవారం రోజున మండల అధ్యక్షులు అల్లపు ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికారం పార్టీ మండల అధ్యక్షుడు అల్లపు ప్రశాంత్ మాట్లాడుతూ,
బీసీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేటాయించిన బీసీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు.బీసీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల బీసీ వర్గాలు అభివృద్ధిలో తీవ్రంగా వెనుకబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బీసీ సబ్ ప్లాన్ నిధులను




పూర్తిస్థాయిలో కేటా యించి బీసీల సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాజ్యాధికారం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిర్వహించి, బీసీల హక్కులను సాధించుకుంటామని హెచ్చరించారు.
ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు
ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి తిరుపతి రమేష్ చందు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన భజన కార్యక్రమాలు

- ఆధ్యాత్మిక చింతన జీవిత పరమావధి
- సర్పంచ్ బందెల సుజాత బాల కిషన్

**జనసముద్రం న్యూస్, కోహెడ,**
**జనవరి 7: ( కోహెడ ప్రసాదరావు):**
భజన కార్యక్రమముల వంటి ఆధ్యాత్మిక చింతన జీవిత పరమావధి అవుతుందని సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారల దేవస్థానం హరిహర క్షేత్రం లో మంగళవారం రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార సమన్వయకర్త వేముల వీరేశం ఆధ్వర్యంలో మండలంలోని నారాయణ్ పూర్, ధర్మసాగర్ పల్లి, శ్రీరాములపల్లి భజన మండలి బృందం చే భక్తి సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ బృందం సభ్యులచే ఆలపించిన భక్తి గీతాలు అల్లరించాయి. గ్రామ సర్పంచ్ బందెల సుజాత తాను చిన్నతనంలో నేర్చుకున్న భక్తి పాటలు పాడి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.
మానవ జీవితంలో భక్తి మార్గము, ఆధ్యాత్మిక చింతన జీవిత పరమాపదిగా ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ధర్మ ప్రచారము చేస్తున్న తిరుమల తిరుపతిదేవస్థానంప్రచారబృందాన్నిఅభినందించారు.
ఇదే కార్యక్రమంలో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ హాజరై తమ కళాకారులకు గుర్తింపు కార్డులు పెన్షన్లు ఇళ్ల స్థలాలు మంజూరీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని వారు ఎన్ను కొన్నారు. మండల కన్వీనర్ గా గుండా శ్రీనివాస్ (నారాయణపూర్) కో -కన్వీనర్ గా మోత్కూరి సంపత్ (ధర్మసాగర్ పల్లి) మండల కో - ఆర్డినేటర్ గా చింతలపల్లి తిరుపతిరెడ్డి (గొట్లమిట్ట)



ఎన్నికయ్యారు. గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు యువజన నాయకుడు గవ్వవంశీధర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా భజన కార్యక్రమాల్ని స్థానిక ఆలయంలో నిర్వహించిన పక్షములో తాను భోజన వసతి కార్యక్రమాన్ని నిర్వహిస్తానని వెల్లడించారు. ఇంకా ఈ సమావేశంలో ఆలయ అర్చక నిర్వహకులు బ్రహ్మశ్రీ డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ, మాజీ సర్పంచ్ గొట్యాల లక్ష్మణ్, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ జూ ఘనంగా వేడుకలు.





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి పిట్టలబాలరాజ్ 50వ జన్మదినం శుభాకాంక్షలు సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు రేవంత్ సైన్యం జిల్లా అధ్యక్షులు ఎండి నజీర్ మాజీ మున్సిపల్ ఫోర్ లీడర్ పోతంశెట్టి మంజుల మాజీ కౌన్సిలర్ పడిగల ప్రదీప్ స్థానిక కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ యాదవ్ టౌన్ సేవాదళ్ అధ్యక్షుడు దాకూరిప్రకాష్ రాయగిరి మూడో వార్డ్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్ పండ్లు జన్మదిన సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో సేవాదళ్ కు రెండు స్థానాలు కల్పించాలి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలోకి తీసుకెళ్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలుపు కొరకు కృషి చేయాలని మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటాలి డిసిసి అధ్యక్షుడు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో ప్రియతమ నాయకులు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రియతమ నాయకులుస్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం కాంగ్రెస్ సేవాదళ్ అభ్యర్థి గెలుపుల కొరకు కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు సామల రవీందర్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్ రామచంద్రపురం ఉప సర్పంచ్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ బ్లాక్ సేవాలాల్ బత్తిని జితేందర్ గౌడ్ టౌన్ సేవాదళ్ దాకూరి ప్రకాష్ యువజన కాంగ్రెస్ నాయకులు బాల్రాజ్ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా నాయకులు నల్లమస రవి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ఉన్నతమైన పదవులు అధిరోహించాలని జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ మాట్లాడుతూ అన్నారు.

# బసవపురం రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ అంశంలో నష్టపరిహారం అందించాలని వినతి.

**- బస్వాపూర్ రిజర్వాయర్ నీరు అందించడం ద్వారా జిల్లాలో అన్ని నియోజవర్గాలు సస్యశ్యామలం అవుతుంది.**
**- ఉత్తంకుమార్ రెడ్డి గారికి ఎమ్మెల్యేలు రిజర్వాయర్ నీరు అందించాలని వినతి.**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యేలు వినతి పత్రం అందజేశారు.బస్వాపూర్ రిజర్వాయర్ నీరు అందించిన అన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు గ్రామాలుసత్స్లానవుతుందనిభువనగిరినియోజకవర్గంలో బసవపురం రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ అంశంలో నష్టపరిహారం విడుదల కోసం కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి లేక రాసారు.
– ఈ లేఖలో, బసవపురం రిజర్వాయర్ ప్రాజెక్టు 90% పూర్తి అయిందని, – ఈ ప్రాజెక్టు ద్వారా భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాల్లోనీరు అందించవచ్చని వివరించారు. 134 కోట్ల నష్టపరిహారం విడుదల కోసం మంత్రి గారిని కోరారు.– ఈ లేఖను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి పంపి, నష్టపరిహారం విడుదల కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ లేఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క "ప్రియారిటీ పేమెంట్" అని నోట్ రాశారు.– సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే తమ నియోజకవర్గం మగాణం అవ్వడం కొరకు పట్టువిడవని తత్వం తో సాగుతున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి.
– ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు డిసిసి ప్రెసిడెంట్ బీర్ల ఐలయ్య తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ నకిరేకల్శాసనసభ్యులు వేముల వీరేశం దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ తదితరులు ఉన్నారు.


# గ్రామంలో ప్రజా సమస్యలను తీర్చడమే ప్రథమ లక్ష్యం :- గ్రామ సర్పంచ్ నాగరాజ్ యాదవ్




**జనసముద్రం న్యూస్ జనవరి 7 :**
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల్ మందిపల్ గ్రామంలో గత రెండేళ్ల నుంచి సర్పంచుల పాలన లేక ప్రత్యేక పాలన అధికారులకు బాధ్యతలు అప్పగించిన గ్రామాలలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు,మురుగు కాలువలు తదితర కార్యక్రమాలనుసక్రమంగానిర్వహించలేకపోయారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా గెలిస్తే ఆ బాధ్యతలను మా పైవేసుకొని సక్రమంగా నిర్వహిస్తామని సర్పంచ్ నాగరాజు యాదవ్ ఇచ్చిన మాట మేరకు గ్రామాలలో వార్డుల పరంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తు త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం గత పదేళ్ల నుంచి బోరు మోటర్లు ఇరుక్కొని వృధాగా ఉన్న బోర్లను బుధవారం తీయించి వాటిని రిపేర్ చేసి త్రాగునీటి సమస్య తీర్చి, అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టి గ్రామ అభివృద్ధియే ప్రథమ లక్ష్యంగా పెట్టుకుంటామని సర్పంచ్ నాగరాజు యాదవ్ అన్నారు.
**ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ** ఇచ్చిన మాటను తప్పకుండా గ్రామాలలో బాధ్యతాయుతంగా పనులు నెరవేరుస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప,వార్డు మెంబర్ మల్లయ్య,చందు,కుమార్, నర్సింలు,వడ్డే కృష్ణయ్య, శివ, ప్రవీణ్, జానకిరామ్, శ్రీను, ఆజి, గ్రామ యువకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి ,

## తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని,




**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 7, 2026:**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.
**ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారులకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షించాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు.
రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించిఅభ్యంతరాలుస్వీకరించడంజరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు తీసుకొని చెల్లించని చిట్ ఫండ్ సంస్థలపై ఫిర్యాదుల స్వీకరణ

## ,ఆదిలాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ సోగ్గాల చంద్రశేఖర్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 7, 2026:**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కనకదుర్గ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యుల వద్ద డబ్బులు తీసుకొని చెల్లించని చిట్ ఫండ్ సంస్థలపై ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని ఆదిలాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ సోగ్గాల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ శాఖ కమిషనర్, ఆదిలాబాద్ జిల్లా రిజిస్ట్రార్ జి. ప్రసూన ఆదేశాల మేరకు ఫిర్యాదులు తీసుకుంటున్నామని, సంబంధిత ఆధారాలతో ఆదిలాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయండి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి




**జనసముద్రం న్యూస్, కోహెడ, జనవరి 7: (కోహెడ ప్రసాదరావు):**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ జిల్లాలోని ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మాణంలో ఉన్న పనులు ,ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గూర్చి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష బుధవారం నిర్వహించారు.
ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ హేమావతి మాట్లాడుతూ, జిల్లాలో ఆయా గ్రామంలో ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులు అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్, గ్రామ మహిళా సమాఖ్య, ఫుడ్ గ్రేన్ స్టోరేజ్, ఆయా పాఠశాలలో ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాల పైన సమీక్షించారు. ఆయా గ్రామంలో స్థల కొరత గల గ్రామాల్లో సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ లతో సమావేశం నిర్వహించి స్థల అన్వేషణ చెయ్యాలని డిపిఓ ను ఆదేశించారు. స్థలం ఉండి పనులు మొదవలవ్వని వాటిని వెంటనే పనులు మొదలు పెట్టీ యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం పనుల్లో ప్రతి వారం పురోగతి సాధించాలని నిర్మాణంలో ఉన్న పనులు ఫిబ్రవరి 15 వరకు పూర్తి చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థలం దొరకని గ్రామాల్లో పనులను రద్దు చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జడ్పీ సీఈవో రమేష్, డిపిఓ రవీందర్, డి ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ చిరంజీవులు, ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిని విడుదల చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు :-మందుల శామ్యూల్



**జనవరి 7 జన సముద్రం న్యూస్ :**
తుంగతుర్తి బయన్న వాగు స్టేజ్ 2 ద్వారా పంట పొలాలకు సాగునీటిని విడుదల చేసి పూజలు చేసి నీటిని విడుదల చేశారు దీని ఉద్దేశించి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి మారిపోయారని దేశానికి వెన్నెముక రైతు అని రైతుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సాగునీరు అందించాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు ప్రతి చివరి ఎకరాకు నీరు అందించడమే లక్ష్యమని తెలియజేశారు రైతు ముఖంలో సంతోషాన్ని చూడాలని తెలిపారు అధికారులు రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగునీటిని అందించే విషయంలో నిమగ్నం కావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో.... తెలంగాణ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న డిసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు బీజేపీ నేత డాక్టర్ రఘు పరామర్శ



**జనసముద్రం న్యూస్ కోరుట్ల నియోజకవర్గం జనవరి 7:**
మెట్ పల్లి : బీజేపీ రాష్ట్ర నాయకులు, నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు బుధవారం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మెట్ పల్లి బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు బొడ్ల రమేష్ తండ్రి బొడ్ల చిన్న గంగారాం ఇటీవల మృతి చెందగా బీజేపీ రాష్ట్ర నాయకులు, నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెట్ పల్లి పట్టణంలోని వారి నివాసంలో ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరై స్వర్గీయ బొడ్ల చిన్న గంగారాం చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అదేవిధంగా మెట్ పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురిగి శ్రీనివాస్ ఇటీవల మాతృవియోగం చెందగా వారి కుటుంబ సభ్యులను సైతం బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పరామర్శించి సంతాపం తెలిపారు.

# చౌడపూర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు డీజే గిరి కిరాణం షాప్ ఓపెనింగ్





**జనసముద్రం న్యూస్ జనవరి 7:**
చౌడాపూర్ మండల్ బీఆర్ఎస్ యువ నాయకుడు డీజే గిరి కిరాణం షాప్ ఓపెనింగ్. బి ఆర్ఎస్ పార్టీ .మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాందాస్,ఉపసర్పంచ్ రాజు, మాజీ ఉప సర్పంచ్ శివకుమార్ గ్రామ అధ్యక్షుడు ఎరుకల కృష్ణయ్య, ఉపాధ్యక్షులు మొగిలిగిద్ద దాస్, యూత్ అధ్యక్షుడు చంద్రకాంత్ ,ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, మైనారిటీసంఘాల అధ్యక్షుడు ముబీన్, రమేష్,కావలి రాజు, ఎరుకల లక్ష్మయ్య, జి సత్తయ్య,ఎం ప్రసాద్, పి కర్ణాకర్, పి భరత్, డి నర్సింలు, ఎం రాములు, ఎం ప్రభాకర్, జి దర్శన్,ఎం సైదయ్య ఎం అనిల్, ఎం ఆనంద్, రమేష్,గౌస్ ఎం వెంకటయ్య, పి యాదయ్య, ఇబ్రహీం, కృష్ణయ్య, యువనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాలో భారీ లోపాలు

## - తక్షణ సవరణ కోరిన మిర్జా ముక్రం బైగ్



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 07 :**
కోరుట్ల పట్టణ మున్సిపల్ అధికారులు ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని వెంటనే సవరించాలని కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం ఉపా ధ్యక్షులు మిర్జా ముక్రం బైగ్ డిమాండ్ చేశారు.15వ వార్డు మరియు ఇతర వార్డులలో ముసాయిదా ఓటర్ల జాబితాలో గత పదిహేను నుంచి ఇరవై సంవత్సరాలుగా తమ వార్డులో నివసించని వ్యక్తుల పేర్లు చేర్చబడినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, ఇతర వార్డులకు చెందిన సుమారు 100 నుంచి 150 మంది ఓటర్ల పేర్లు కూడా 15వ వార్డు ఓటర్ల జాబితాలో ప్రచురితమయ్యాయని తెలిపారు. ఈ లోపాలను వెంటనే సరిదిద్దాలని కోరుతూ బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ రవీంధర్, ఆర్డీవో, ఎమ్మార్వోలకు సంబంధిత అధికారులను ముసాయిదా ఓటర్ల జాబితాను పున'పరిశీలించి, న్యాయసమ్మతంగా సవరించాలని ఆయన అధికారులను కోరారు.

# కాళిక మాత బోనాలను జంట గ్రామాల ప్రజలు విజయవంతం చేయాలి

## మందిపాల్ గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్



**జనసముద్రం న్యూస్ జనవరి 7 :**
చౌడపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్,మందిపల్ జంట గ్రామాల మధ్యన ఉన్న కాళికామాత బోనాలను శుక్రవారం రోజు నిర్వహించడానికి రెండు జంట గ్రామాలైన ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగింది. ఆలయశుద్ధి కార్యక్రమాన్ని బుధవారం రోజు జంట గ్రామాల ప్రజలు గుడి దగ్గర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శుక్రవారం రోజు జరిగే కాళిక మాత బోనాల ఉత్సవాలను జంట గ్రామాల ప్రజలు ఘనంగా విజయవంతం చేయాలని అన్నారు.

# నాయకపోడు జీవితాలలో కొత్త జీవనోపాదిని కల్పిస్తున్న ఇంధన్ పెల్లిఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ





**ఖానాపూర్ నియోజకవర్గం ,జన సముద్రం న్యూస్ జనవరి 07:** ఖానాపూర్ నియోజకవర్గం లోని కవ్వాల్ అడవి డివిజన్ లోని ఇందన్ పెల్లి రేంజ్ పరిధిలోని నాయకపు గూడా వాసులు వెదురుతో ఫర్నిచర్లు వివిధ రకాల ఇంటిలోని వాడక వస్తువులను తయారు చేస్తున్నారు వివరాల్లోకి వెళితే ఇంధన్ పెల్లి రేంజ్ పరిధిలో నయకపు
గూడెంలోని ప్రజలు వెదురుతో విచక్షణ రహితంగా అడవి నుండి తీసుకుని వచ్చి వెదురుతో తడకలు గుమ్మలు పోనకలు తయారు చేసే వారు,దీనివల్ల అటవీ కి,వన్యప్రాణుల కు చాలా నష్టం జరుగుతుంది.కనుక వీరికి ప్రత్యామ్నాయ ఉపాధి క్రింది వెదురు తో అలంకరణ వస్తువులు, సోఫా లు తయారు చేయడం కోసం అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో (హెచ్ వై టి ఐ సి ఓ ఎస్) ప్రతినిధి వెంకటెట్, (ఈ డి ఐ ఐ) ప్రోజెక్టు అధికారి దేవేందర్ గారి సారధ్యం, సమన్వయంతో అటవీ లోని వెదురు పైన వత్తిడిని తగ్గించి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపడానికి ఇందన్ పల్లి లోని నయకపుగూడ గ్రామస్తుల ను మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రీసెర్వ్ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ వారి జీవన విధానం చూపించడం జరిగింది.దానికి నాయకాపు గూడ గ్రామస్తులు వెదురు తడకలకు బదులు ఇలాంటి అలంకరణ వస్తువులు తయారు చేస్తున్నారు.
అదేవిధంగా వీరికి అటవీశాఖ అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తోంది,
ప్రస్తుతం వేరు బయటి నుండి వెదురు టెండర్ ద్వారా వెదురు కొనుగోలు చేసి,వేరు వస్తువులు తాయారు చేస్తున్నారు.
త్వరలో వేరు అగర్ బత్తి పుల్లలు, ఆకులతో చేసిన విస్తరి ప్లేట్లు తయారు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అని ఎఫ్ ఆర్ ఓ లక్ష్మీనారాయణ తెలిపారు

# అంబాజీపేట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీలి
## మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని దుప్పట్లు పంపిణీ




**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జనవరి 7,** మెదక్ జిల్లా:చిన్న శంకరంపేట్ మండలం అంబాజీపేట గ్రామంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని అంబాజీపేట గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బైండ్ల రాజ్ కుమార్
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మ దేవేందర్ రెడ్డి గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అలాగే వారుమరిన్ని పదువులను పొందాలని మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అంబాజీపేట వార్డు సభ్యులు కొమరవెల్లి మల్లేష్ గౌడ్, సాన స్వప్న వెంకన్న, బి ఆర్ యస్ పార్టీ నాయకులు కుమ్మరి యాదగిరి, సాన రామకృష్ణ, సుంకరి చంద్ర గౌడ్, సాన మోహన్ , బైండ్ల సిద్ది రాములు, కుమ్మరి బాబు, సాన రమేష్, కూర్మ యాదగిరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనసముద్రం కథనానికి స్పందన
## ఎట్టకేలకు రోడ్డు పై గుంతలు పూడ్చిన జమ్మికుంట మున్సిపల్ శాఖ యంత్రాంగం



**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 07:**
జనవరికరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలో గల ఆర్ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జి) కొత్తపల్లి వద్ద రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో జనసముద్రం పత్రిక ద్వారాగతంలో పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దీంతో కదిలిన జమ్మికుంట మున్సిపల్ శాఖ మరియు కార్మిక సిబ్బంది సహకారంతో రోడ్డుపై గుంతలను పూడ్చివేశారు. జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతం కొత్తపల్లి వద్ద రోడ్డు విస్తరణ పనులు కూడా చేపట్టడంతో యువకులు, సామాజిక కార్యకర్తలు, పట్టణవాసులు ఓటర్లు హర్షం ప్రకటించారు. జమ్మికుంట పట్టణ ప్రాంతం నుండి వావిలాల, ఇల్లందకుంట మండలం వైపు వెళ్లే రోడ్డు గజానికో గుంతగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురైన విషయం విధితమే. స్పందించిన జమ్మికుంట మున్సిపల్ శాఖ అధికారులు మంగళవారం రోజు న రోడ్డు పై ఉన్న గుంతలను పూర్తిగా పూడ్చివేయడంతో ప్రజలు, వాహనదారులు తమ సంతోషాన్ని వెలిబుస్తున్నారు.

# మడురు గ్రామంలో స్వచ్ఛభారత్



**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జనవరి 7,**
మెదక్ జిల్లా:చిన్న శంకరంపేట మండలం మాదురు గ్రామంలో రఘునందన్ రావు ఆదేశాల మేరకు సర్పంచ్ దివ్య లింగ గౌడ్ గారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించి, పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పద్మ నాగులు,వార్డు సభ్యులు భావన చంద్రం బాబు ఎల్లం మరియు బిజెపి నాయకులు బాగాగౌని సురేష్ గౌడ్ శంకర్ యాదగిరి శ్రీనివాస్ పారిశు ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర అనారోగ్య సమస్యలతో అనాధగా జీవిస్తున చొక్కం రాజు
## పరామర్శించి పండ్లు, అందజేసిన కాంగ్రెస్ నాయకులు..



**ఎల్కతుర్తి జనవరి 07( జనసముద్రం ):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో అనాధగా రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న చొక్కం రాజు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. కొద్ది రోజుల కిందట ఇంటిలో కాలుజారి పడడంతో కాలు విరిగి బాధపడుతున్న క్రమంలో ఈవిషయం తెలుసుకొని అతనికి పండ్లు అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్ వారితో పాటుగా కాంగ్రెస్ నాయకులు కలిసి రాజు ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చికిత్సకు అవసరమయ్యే ఖర్చులు కూడా త్వరలో అందజేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో యువ నాయకులు గొడిశాల అర్జున్ గౌడ్, జనగాని ప్రవీణ్ గౌడ్, పెరుగు మధు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాల మేరకు సౌకర్యాలు కల్పన ,
## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గద్దం వివేక్ వెంకటస్వామి,




**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 7, 2026 :**
మంచిర్యాలజిల్లాలో ప్రజల అవసరాల మేరకు సౌకర్యాలు కల్పించి మంచిర్యాల జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల కార్యచరణను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యా ల డి.సి.పి. ఎ.భాస్కర్, మందమర్రి తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, ఆర్.టి.సి. డి.ఎం. లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ మందమర్రి ప్రాంత ప్రజల సౌకర్యార్థం మందమర్రి పట్టణంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యచరణ ప్రారంభించడం జరిగిందని, బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ మందమర్రి ప్రాంతంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు చేయడం జరిగిందని, 2, 3 నెలలలో ప్రారంభించి సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. మందమర్రి నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, చెన్నూర్ నుండి హైదరాబాద్ కు అన్ని గ్రామాలను అనుసంధానం చేస్తూ 4 బస్సులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ నుండి కాటారం, కాళేశ్వరం వరకు ప్రజల సౌకర్యార్థం బస్సుల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొంది పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల సమయానికి ఇబ్బందులు లేకుండా బస్సుల రవాణాకు సహకరించాలని తెలిపారు. ఆర్థిక అభివృద్ధికి దాదాపు 20వేల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణ సదుపాయాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని ఆర్. కె.1 ప్రాంతంలో 15 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘ నిధులతో క్రిస్టియన్ స్మశాన వాటిక లో అంతర్గత రహదారి నిర్మాణం, వేచి ఉండు గది/ డ్రెస్సింగ్ రూమ్, ఫెన్సింగ్ ఇతర పనులకు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి శంకుస్థాపన చేశారు. సింగరేణి సి ఎం డి ద్వారా మంజూరు చేసుకుని 15 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి ఉన్నట్లయితే నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పటిష్టమైన లైటింగ్ వ్యవస్థ కొరకు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతన టవర్ వగన్ వెహికల్ ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సౌర విద్యుత్ లైట్లను గ్రామాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ క్రమంలో ఇప్పటివరకు 30 లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రామకృష్ణాపూర్ ప్రాంతం కొరకు 3 మంజూరు అయ్యాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలో లే అవుట్లను సక్రమంగా చేపట్టి రహదారులు,మురుగుకాలువలుఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకం క్రింద 40 కోట్ల రూపాయలతో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు పనులు చేపట్టడం జరిగిందని, 4 నెలలలోపనులు పూర్తిచేసిత్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**రామకృష్ణాపూర్ ప్రాంతంలోని ఠాగూర్ స్టేడియంలో కాకా వెంకటస్వామి మెమోరియల్ చేపట్టిన టి 20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు.**
ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారుల ప్రతిభవెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2 సంవత్సరాల క్రితం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు.
17వ తేదీన హైదరాబాద్ లోని జింఖానా మైదానంలో తుది పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తితో పోటీలలో పాల్గొని క్రీడాకారులకు ఏకాగ్రత పెబోతుందని తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మంచిర్యాల జిల్లాలో స్టేడియం కప్ నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు.
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో ప్రజలలో శారీరక శ్రమ తగ్గిందని, తద్వారా అనారోగ్యాలకు గురవుతున్నారని, అంటు వ్యాధులను తట్టుకునే శక్తిని కోల్పోతున్నారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటులకు గురై చిన్న పనులకు అలసిపోతున్నారని తెలిపారు. ఆటలు, క్రీడల ద్వారా ప్రతి ఒక్కరు శారీరక దారుఢ్యం, మానస ఉల్లాసం పొందుతారని, ఆత్మస్థైర్యం పెంపొందుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలు, స్నేహభావం అలవాడతాయని, పనిలో ఏకాదశి పెరుగుతుందని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గల ఆర్ ఆర్ నగర్ లో 50 లక్షల రూపాయల 15వ పట్టణ ప్రగతి ఆర్థిక సంఘం నిధులతో హిందూ స్మశాన వాటిక, అంతర్గత రహదారి నిర్మాణం, వెయిటింగ్ హాల్/డ్రెస్సింగ్ రూమ్ పనులకు శంకుస్థాపన చేశారు.
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ ప్రతి మనిషి మరణించిన తర్వాత గౌరవంగా పంపించేందుకు స్మశాన వాటిక అవసరమని, ఈ క్రమంలో ప్రజల సౌకర్యార్థం 50 లక్షల రూపాయల వ్యయంతో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయడం జరుగుతుందని, అవసరం మేరకు 20, 30 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్మశాన వాటికలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్,అంతర్గత రహదారులు, ఇతర అవసరాలను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేసిన హిందూ స్మశాన వాటిక పనులను 2 నెలలలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం లైటింగ్ ఏర్పాటు కొరకు మంజూరు చేసిన వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అన్ని వార్డులు, పబ్లిక్ ప్రాంతాలలో సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ
## ,మంచిర్యాల జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 7, 2026:**
అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మాట్లాడుతూ అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు.



తన చిన్నతనంలోనేచూపును కోల్పోయి 17 సంవత్సరాల వయసులోనే తాను చదివిన పాఠశాలలో ప్రొఫెసర్ గా నియమించబడ్డాడని తెలిపారు. అంధుల తేలికగా చదివి, రాయగలిగే లిపితయారు చేయడం కోసం అహర్నిశలు కృషి చేశాడని, చార్లెస్ బార్బియర్ తయారు చేసిన 12 చుక్కలను 6 చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో పేర్చుతూ అక్షరాలు, పదాలు, అంకెలు, సంగీత చిహ్నాలను రూపొందించాడని తెలిపారు.



విప్లవత్మకమైన మార్పుతో6చుక్కలతో 250 గుర్తులు రూపొందించాడని, ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ లిపి కి గుర్తింపు వచ్చిందని తెలిపారు. దేశంలో బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసిందని, ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు తమ దేశపు కరెన్సీపై లూయిస్ బ్రెయిలీ బొమ్మను ముద్రించి విడుదల కేసి గౌరవించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోలనూరు వద్ద గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

**జనసముద్రం న్యూస్ జనవరి 7 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**
కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు చందుర్తి సర్కిల్ సీఐ జి.వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం కొలనూరు గ్రామ శివారులోని కట్టచెరువు వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు అందిన నమ్మదగిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేసిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని సోదా చేయగా వారి వద్ద 50 గ్రాముల నిషేధిత గంజాయి లభ్యమైంది దీంతో వారి వద్ద నుండి గంజాయిని ఒక బైక్ మరియు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు నిందితులను మాలోత్ వంశీ భూక్య రెడ్డి తండా బానోత్ ఆనంద్ నాయక్ కరీంనగర్ తమ్మిడి పృథ్వీరాజ్ కరీంనగర్ గా గుర్తించి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై ప్రశాంత్ రెడ్డి మరియు కానిస్టేబుళ్లు విశాల్ నాగరాజు తిరుపతిలను సీఐ అభినందించారు గంజాయి అక్రమ రవాణా మరియు వాడకంపై




కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రాధాన్యం : సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, జనవరి 7,జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ రాజీవ్ సెంటర్లో మెయిన్ రోడ్డు పక్కన నీటి పైప్లైన్ లీకేజ్ లను గుర్తించి తక్షణమే స్పందించి కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత మరమ్మత్తు పనులు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పాల్గొని గ్రామస్తులతో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో మంచినీటి పైపు లీకేజీలు మరియు ఇతర ప్రజా సమస్యలు ఏమైనా ఉన్నచో వెంటనే సర్పంచ్ దృష్టికి,పంచాయతీకి తెలియజేయాలి అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే మాకు ప్రాధాన్యమని, ప్రజల సమస్యల పరిష్కారమే- గ్రామ అభివృద్దే లక్ష్యంగా సర్పంచ్ పనిచేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు , గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక ముఠాగా ఏర్పడి బెదిరింపులకు పాల్పడలనుకున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్




**జనసముద్రంన్యూస్ జనవరి 7రాజన్న సిరిసిల్లజిల్లా రూరల్ రిపోర్టర్:** 9mm పిస్టల్05 రౌండ్స్ స్వాధీనంవివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితేఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తోకల శ్రీకాంత్ దాసరి తిరుపతి పయ్యలపు గోవర్ధన్ జగిత్యాల జిల్లాకు చెందిన మంజరి సురేందర్ అనే నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేయడం డబ్బు వసూలు చేయడం భూ వివాదాలలో జోక్యం చేసుకోవడం లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్నరన్న నమ్మదగిన సమాచారం మేరకు తంగళ్లపల్లి గ్రామశివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వీరిని అపి తనిఖీ చేయగా వీరి వద్ద ఒక్కటి 9mm పిస్తోల్ 05 రౌండ్స్ ఉండగా వాటిని స్వాధీన పర్చుకొని నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారుప్రజలను బెదిరించడం అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు

## రేపు పి.వి. హుజురాబాద్ జిల్లా ఏర్పాటు కోసం భారీ ర్యాలీ
## పివి హుజురాబాద్ జిల్లా సాధన జేఏసీ









**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 07 జనవరి:** హుజూరాబాద్ కేంద్రంగా పి.వి. పేరున ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తో 8.1.2026 గురువారం రోజున హుజురాబాద్లో భారీ ర్యాలీ నిర్వహించనుంది హై స్కూల్ గ్రౌండ్ నుంచి ఉదయం 6 గంటల 30నిలకు ప్రారంభమవుతుందని పివి హుజురాబాద్ జిల్లా సాధన జేఏసీ శాఖ పేర్కొంది.
ఈ ర్యాలీలోఅన్ని రాజకీయ పార్టీలు,వ్యాపారవాణిజ్య సంఘాలు,కుల వృత్తుల ప్రజలు, ప్రజాసంఘాలు,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు,పెన్షనర్లు, న్యాయవాదులు, డాక్టర్లుమరియు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనిర్యాలీని విజయవంతం చేయాలని కోరుతున్నారు. జమ్మికుంట మున్సిపల్ పట్టణంతో పాటు జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలోని ఆయా గ్రామాల ప్రజలు,యువతీ, యువకులు, సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు పెద్ద మొత్తంలో హాజరై ర్యాలీని విజయవంతం కావాలని సూచించారు.

## భద్రాద్రి రాముని దర్శించుకున్నజెడి లక్ష్మీనారాయణ.



**జనసముద్రం న్యూస్ జనవరి 7 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ :** భద్రాచలం సిబిఐ పూర్వజేడి శ్రీ లక్ష్మీనారాయణ బుధవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు రామాలయానికి వచ్చిన శ్రీ జేడీ కి ఆలయ ఈవో శ్రీ దామోదర్ రావు స్వాగతం పలికారు.
శ్రీ సీతారామచంద్ర స్వామి వారినిదర్శించిన అనంతరం అర్చకులు వేద పండితులు శ్రీ జేడీని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలి : బత్తుల వెంకటేశ్వర్లు.



**జనసముద్రం న్యూస్, బూర్గంపాడు, జనవరి 7.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సుందరయ్య నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు కొనసాగించాలని ప్రజాసంఘాలు నిర్ణయించడం జరిగిందని అన్నారు.
వాస్తవానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మారు స్తుందని అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబి జి రామో జీ పేరుతో మార్పు చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం విధానానికి వ్యతిరేకంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఉపాధి కార్మికులందరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గ్రామాలలో పెద్ద ఎత్తున పోరాటం లోకి రావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన ఎస్కే అబీదా పాలపాటి వేణు బాలరాజు కుమారి లక్ష్మి చల్ల రామ దేవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించండి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి వినతిపత్రం అందజేత,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 7:** భీమారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని చెన్నూరు శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి బుధవారం రోజున భీమారం మండల కేంద్రంలో భీమారం గ్రామానికి చెందిన యువకులు సోను, రాజేశం, కేశవ్, అరవింద్, కుమారస్వామి వినతి పత్రం అందజేశారు,

## కమ్యూనిస్టుల ఐక్యత తక్షణ కర్తవ్యం
## రాజ్యాంగ హక్కుల్ని అపహాస్యం చేస్తున్న బిజెపిసిపిఐ సెమినార్ లో మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 7మహబూబాబాద్:** దేశంలో నిరంతరం పేదల పక్షాన నిలబడి పోరాడి కమ్యూనిస్టుల ఐక్యత తక్షణ కర్తవ్యం అని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి అన్నారు బుధవారం మహబూబాబాద్ లోని లయన్స్ భవనంలో భారత దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత నేటి ఆవశ్యకత అనే అంశంపై బి విజయ సారథి అధ్యక్షతన జరిగిన సెమినార్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కమ్యూనిస్టు పార్టీలు చీలిపోయి బలహీన పడడం వల్లనే దేశంలో మతోన్మాదులు పెరిగిపోయారని కేంద్రంలోని మోడీ ప్రభుత్వందేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని మోడీ ప్రభుత్వం నియంతృత్వ , ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నించిన విపక్షాలు, మేధావులు, కవులు, కళాకారులపై కక్ష గట్టి అక్రమ కేసులు పెట్టి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, ఎర్రజెండా
పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని కమ్యూనిస్టులు విడిపోవడం విచిన్నంతో దేశంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ప్రజల పక్షాన నిలబడి పోరాడా కమ్యూనిస్టులు ఐక్యం కావాలని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

**సిపిఐ జాతీయ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండిసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శితో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

ఈనెల 18న ఖమ్మంలో జరుగు సిపిఐ జాతీయ శతవాసికోత్సవాలముగింపుఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు.
చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. వందేళ్ల సిపిఐ సమర చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమకాలిన రాజకీయ పరిస్థితులు, మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు.ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి సిపిఐ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని, వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిధ్యంవహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని తెలిపారు.
శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.కరపత్రాలు, పోస్టర్లు,జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు.20న జాతీయ స్థాయి సెమినార్ఖమ్మంలో జనవరి 20న జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్ కు అన్ని వామపక్షాల జాతీయ నాయకులు హాజరుకానున్నారని తెలిపారు.సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబి, వామపక్షాల నేతలు దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు.
భారతదేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బి అజయ్ సారధి రెడ్డి,నల్లు సుధాకర్ రెడ్డి రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్,చింతకుంట్ల వెంకన్న టియు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, ప్రజా పక్షం జిల్లా స్టాపర్ కల్లూరి ప్రభాకర్, టీఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఉదయధీర్143 జిల్లా కన్వీనర్ గట్టయ్య పాల్గొన్నారు

## పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,






**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ,జనవరి 7, 2026:** ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్ మెంట్ (పోష్)-2013 చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ప్రతినిధులు కవిత, శివ కీర్తి లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులతో పోష్ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారంపై తెలుసుకోవాలని, మహిళల సంక్షేమం కొరకు ఈ చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.
మంచిర్యాల జిల్లాలో స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు తాము పని చేసే ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.
మంచిర్యాల జిల్లా స్థాయిలో స్థానిక ఫిర్యాదుల కమిటీ కొనసాగుతుందని, కనీసం 10 మంది పని చేసే జిల్లా శాఖ కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి వివరాలు తెలియజేసినట్లయితే ఆన్ లైన్ షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాలో ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదులకమిటీలు కొనసాగుతున్నాయని తెలిపారు.
అసంఘటిత రంగాలలో పని చేస్తున్న మహిళలు ఫిర్యాదు కొరకు స్థానిక కమిటీని సంప్రదించవచ్చని, ఈ కమిటీలలో ఫిర్యాదు చేసిన 90 రోజులలో విచారించిన తరువాత 10 రోజులలో ఫిర్యాదు నివేదికనుసంబంధిత జిల్లా అధికారికి సమర్పించడం జరుగుతుందని, నివేదిక అందిన 6 నెలల సమయంలోగాచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులో తుది తీర్పు సంతృప్తికరంగా లేనట్లయితే అప్పీలు కొరకు ట్రిబ్యునల్/ న్యాయస్థానాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. లైంగిక వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పని ప్రదేశాలను మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదులు చేసినట్లయితే సదరు ఫిర్యాదుదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. సంఘటన జరిగిన 3 నెలల వ్యవధిలోగా ఫిర్యాదు చేయాలని, మహిళల సంక్షేమం కోసం హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 181 ఏర్పాటు చేయడం జరిగిందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చట్టంసంబంధితగోడ ప్రతులను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తన ధ్యేయం,,
## తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,,





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 7.2026:** చెన్నూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఉన్నారు, బుధవారం రోజున భీమారం మండల కేంద్రంలో ని బస్టాండ్ వద్ద సామూహికమరుగుదొడ్లకు భూమిపూజ నిర్వహించారు, భీమారం బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో చెన్నూరు నియోజకవర్గం ప్రథమ స్థానంలోనిల్పడమేతన ప్రథమ లక్ష్యం అని, చెన్నూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు, రాబోయే ఒకటిరెండుసంవత్సరాలలోచెన్నూరు నియోజకవర్గం రూపు రేఖలు మారిపోతాయని అన్నారు,
ఈ కార్యక్రమంలో భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి-పున్నంచంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి, పోడేటి రవి, మోహన్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, ఉష్క మల్ల శ్రీనివాస్, రాజ్ కుమార్ నాయక్, అలకాటి తిరుపతి, కొక్కుల నరేష్, భూక్య లక్ష్మణ్, బూరుగుపల్లి సర్పంచ్ మాడె మల్లేష్, అన్నముల్ల అశోక్, మద్దికల్ సర్పంచ్ పోతం సమ్మన్న పాల్గొన్నారు

## ట్రాఫిక్ నియమాలు పాటించాలిమోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయి చరణ్ వెంకట్ రెడ్డి




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 7:** మహబూబాబాద్జిల్లాలోరోడ్డుభద్రతమాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలో ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు వాహన డ్రైవర్లకు ప్రమాదకరమైన డ్రైవింగ్ మరియు అతివేగం వల్ల కలిగేనష్టంపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్అనుసరించడం,వాహనాలనుఓవర్టేక్చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించేసమయాలలోతీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేకకార్యక్రమాలునిర్వహించడంజరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయి చరణ్ వెంకట్ రెడ్డి అన్నారు..

# జనాభా ప్రతిపాదికన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి.





- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ...

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 7:**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో, పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారి ఆదేశాలమేరకు బుధవారం రోజున బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని, చట్టబద్ధత కల్పించాలని మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేయడం జరిగింది.

**ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ మాట్లాడుతూ..**

రానున్న ఆర్థిక సంవత్సరం నుండే జనాభా ప్రతిపాదికన బీసీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలని, దానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పుడే బీసీలకు న్యాయం జరిగి, విద్యా, ఆర్థిక, సామాజిక రంగాల్లో బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

బీసీలకు బడ్జెట్ కేటాయింపులు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయని,
తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న బీసీలకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం దొరనిని అవాలంబిస్తున్నాయని ఆరోపించారు. జనాభా ప్రకారం నిధులు కేటాయించాలని కోరారు.

ప్రత్యేకంగా విద్యారంగం అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్వావలంబన కోసం బీసీ సబ్ ప్లాన్ అత్యవసరమని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని, ముఖ్యంగా ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణన నివేదికను వెంటనే ప్రజల ముందుకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కుల గణన నివేదికను దాచిపెట్టడం ద్వారా బీసీల హక్కులను కాలరాస్తున్నారని, ఇది తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుజనుల రాజ్యాధికారమే బీసీల సమస్యలకు శాశ్వత పరిష్కారమని, ప్రజాస్వామ్య పోరాటాల ద్వారా తమ హక్కులు సాధించుకునేంత వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం ఆగదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు పాకాల దినకర్, దాస్యపు దీపక్, పడాల శివతేజ,ఎల్తపురాజశేఖర్,మైనార్టీవిభాగంజిల్లానాయకులు వసిమొద్దీన్, సీపతి సాయికుమార్, బూర రవీందర్, గణవేని నగేష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య మనుగడ ప్రతికరంగం మసకబారిపోకుండ ఉండాలి జర్నలిస్టులు క్రియాశీలకంగా పని చేయాలి

# జన సముద్రం న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన శ్రీరాంపూర్ తాహశీల్దార్ జగదీశ్వరరావు

**జనసముద్రం న్యూస్ : జనవరి 8 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్):**



శ్రీరాంపూర్ మండల తాహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రోజు తాహశీల్దార్ పి.జగదీశ్వరరావు జన సముద్రం న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

సమాజంలో పత్రికా రంగానిది విలేకరులవి చాలా కీలకమైన పాత్ర ప్రజల సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు క్రియాశీలకంగా పని చేయాలని తెలిపారు.
నాయబ్ తాహశీల్దార్ శంకర్ మాట్లాడుతూ పత్రికలు విలేకరులు నిజాలను నిర్భయంగా రాయాలని అప్పుడు సమాజ మార్పు సాధ్యమవుతుందని వ్యవస్థ సముతుల్యత ఏర్పడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ గర్రెపల్లి శంకర్ , రెవెన్యూ సిబ్బంది, జనసముద్రం న్యూస్ పత్రిక పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ బొబ్బిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోడకొండలో వాలీబాల్ టోర్నమెంట్




**చింతపల్లి జనవరి 7 (జనసముద్రంన్యూస్):**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చింతపల్లి మండలంలోని గోడకొండ్ల గ్రామంలో ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు వాలీబాల్ టోర్నమెంటును స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల వెనుక గల మైదానంలో నిర్వహించనున్నట్టు ఆర్గనైజర్ అర్కపల్లి సాయి ప్రసాద్, శివ కృష్ణ కర్నాకర్ బుధవారం తెలిపారు. వాలీబాల్ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ నగదు పారితోషికం అందించనున్నట్టు వెల్లడించారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 11వ తేదీలోగా రూ. 999లు ఎంట్రీ రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.

# బాలిక అదృశ్యం పై కేసు నమోదు చేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ


**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:**



07 జనవరితేదీ: 7-1-2026 రోజున ఫిర్యాది రాపెల్లి రమేష్ తండ్రి: కనకయ్య వయసు: 56 సంవత్సరాలు గ్రామం: బిజిగిరి షరీఫ్ అను అతడు ఈరోజు (బుధవారం) ఉదయం 11 గంటలకు తను మరియు తన భార్య అయిన రమ కలిసి హనుమకొండలో ఫంక్షన్ ఉండగా వెళ్లి ఇంటికి తిరిగి సాయంత్రం వేళ మూడున్నర గంటలకు వచ్చేసరికి తన చిన్న కూతురు అయిన రాపెల్లి ప్రసన్న తండ్రి రమేష్: వయసు: 23 సంవత్సరాలు ఇంట్లో కనిపించడం లేదని తమకు తెలిసిన స్నేహితులు మరియు బంధువులను విచారించగా ఆచూకీ తెలియలేదు అని తెలుపగా జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టౌన్ సి.ఐ.రామకృష్ణ తెలిపారు.

# బాల కార్మికుడికి విముక్తి

## కలెక్టర్ ఆదేశాల మేరకు యజమానురాలి పై కేసు నమోదు చేసిన జమ్మికుంట సి.ఐ







**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 07 జనవరితేదీ:**

7- 1- 2026 రోజున ఫిర్యాది డెక్క చందన భర్త: శేఖర్ గ్రామం: కరీంనగర్ అను ఆమె అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా పనిచేస్తూ ఉండగా కరీంనగర్ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఆపరేషన్ స్మైల్ -12 లో భాగంగా తమ సిబ్బందితో జమ్మికుంట పరిధిలో తనిఖీలు చేస్తూ ఉండగా శ్రీ మాతా బెవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్ బిస్లరీ వాటర్ ప్లాంట్ లో సూరజ్ కుమార్ తండ్రి: సంజయ్ మాంజి వయసు: 11 సంవత్సరాలు బీహార్ రాష్ట్రానికి చెందిన బాలుడని చైల్డ్ లేబర్గా గుర్తించి ఇట్టి బాలుడిని పనులు పెట్టుకున్న కంకణాల అనిత రెడ్డి భర్త: కిరణ్ కుమార్ రెడ్డి గ్రామం: జమ్మికుంట అను ఆమెపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట టౌన్ సి ఐ రామకృష్ణ ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

# బయ్యారం గ్రామంలో అండర్17 బాలుర కబడ్డీ పోటీలు







-క్రీడల్లో గెలుపుఓటములు సహజం : మంత్రి వాకాటి శ్రీహరి.
- గెలుపు ,ఓటమిల్లో పాఠాలను మార్గదర్శకంగా చేసుకోవాలి :మంత్రి సీతక్క.

**పినపాక, జనవరి 7,జన సముద్రం న్యూస్:**

69వ జాతీయస్థాయి అండర్17 బాలుర కబడ్డీ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, కంది చారిటబుల్ ట్రస్ట్, మౌర్య టెక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి & మత్స్య, క్రీడలు & యువజన సేవల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా & శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరిఅనసూయ (సీతక్క), పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ తదితరులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకాటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మణుగూరు ప్రధాన కూడలి నుంచి సీఎం టార్చ్ ర్యాలీని మంత్రి వాకాటి శ్రీహరి ప్రారంభించారు.

ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు.

జాతీయ కమిటీ పోటీల సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరి ని ఆకట్టుకుంది.
అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి "ఈస్ట్ ఆర్ వెస్ట్ ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్ బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ క్రీడా సంభరం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు.
కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ అని, మన మట్టిలో పుట్టిన ఈ ఆటలు మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటుతాయని అన్నారు. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే క్రీడ అని, గెలుపుఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దేశ చరిత్రలో తొలిసారిగా మారుమూల గిరిజన ప్రాంతమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు.
ఈ పోటీల ద్వారా బయ్యారం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని తెలిపారు.
వాజపేయి ప్రధానమంత్రి గా వున్న కాలంలో భారత్‌పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా "గెలుపుఓటములకన్నా మనసులు గెలుచుకొని రావాలి" అన్న సందేశాన్ని గుర్తు చేస్తూ, బయ్యారానికి వచ్చిన క్రీడాకారులు కూడా ఇక్కడి ప్రజల మనసులు గెలుచుకొని వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.
– మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను బయ్యారం గ్రామంలో నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్న కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం వారు సుమారు ఆరునెలల పాటు శ్రమించి, ఏర్పాట్ల నుంచి ఆతిథ్యం వరకుసమర్థవంతంగానిర్వహించడంఅభినందనీయమన్నారు.

దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపుఓటములను సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి తప్పిదాలతో ఓడిపోయినప్పుడు నిరాశ చెందకుండా, గెలుపు ఇచ్చే ఆనందాన్ని, ఓటమి ఇచ్చే పాఠాలను జీవితానికి తీసుకెళ్లాలని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారులందరికీ ఆమెహృదయపూర్వకశుభాకాంక్షలుతెలియజేశారు. – పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బయ్యారంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం ఎంతో సంతోషకరమన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.
ఇప్పటికేరాష్ట్రస్థాయికబడ్డీపోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా జాతీయస్థాయి పోటీలను కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఇది మరచిపోలేని అనుభవంగా నిలుస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింతగా పెరుగుతుందని, క్రీడల నిర్వహణలో జిల్లాయంత్రాంగంపూర్తిసహకారంఅందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్దే,సర్పంచ్ చంద్రావు, కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తాసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సంకీర్ , ఎంపీఓ వెంకటేశ్వర రావు, క్రీడా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింథటిక్ ట్రాక్ నిర్మాణం జరగాలంటే కబ్జా స్థలాలు కళాశాలకు అప్పగించాలి

## కబ్జా దారుల నుండి జమ్మికుంట డిగ్రీ కళాశాల ను కాపాడండి సామాజిక కార్యకర్త - గట్టు సాయిరాం

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 07**





జనవరిజమ్మికుంట పట్టణ నడిబొడ్డున కేంద్ర బిందువుగా ఉన్నటువంటి కళాశాల మైదానంకి కేంద్ర నిధులు 6 కోట్లు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కానీ ఈ డిగ్రీ కళాశాల మైదానమును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసినారు.

కావున వెంటనే కబ్జా స్థలాలను గుర్తించి ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేసి ఆ స్థలాలను ప్రభుత్వ కళాశాలకు అప్పగించిన తర్వాత మాత్రమే
ఈ యొక్క ట్రాక్ నీ నిర్మించాలి అని గట్టు సాయిరాం తెలియజేశారు. గతంలో కబ్జా స్థలాల గురించి అనేక అక్రమ కేసులకు, లాఠి దెబ్బలకు సహితం భయపడకుండా అనేక ఉద్యమాలు చేశాము. కావున కేంద్రబిందువుగాఉన్నటువంటి కళాశాల మైదానంలో ఆడపడుచులు బతుకమ్మ పండుగ చేసుకోవడానికి, అలాగే చిన్న పిల్లలు ఆటలు ఆడుకోవడానికి మరియు వాకర్స్ కి ఉపయోగపడుతుంది.
కావున ఈ ట్రాక్ విషయంలో జమ్మికుంట ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరికి సౌకర్యంగా ఉండే విధంగా ఉంటేనే ఈ యొక్క ట్రాక్ నిర్మాణం జరగాలని ఆయన అన్నారు.


ఈ కార్యక్రమంలో కొత్త గణపతి రెడ్డి , సందీప్, నవీన్ , నిరూప్, అనిల్, అఖిరానందన్ , శ్రీకాంత్, సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సంచార సంజీవని డిండి 108

**జనసముద్రం న్యూస్ జనవరి 07: డిండి :**



ఈఎంటి టెక్నీషియన్ కొర్ర శంకర్



108 ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సలీం



108 నల్లగొండ జిల్లా మేనేజర్ మధు

ఆపదలో ఉన్న వారికి తక్షణ వైద్య సేవలు పొందాల్సిన బాధితులను తక్షణమే ఆసుపత్రికి చేర్చి ప్రాణాపాయం నుండి కాపాడుతూ ఎంతో సేవలందిస్తున్నాయి.
108 అంబులెన్సులు.వైద్య పరిభాషలో చెప్పాలంటే 108 అంబులెన్సులు "గోల్డెన్ అవర్"లో రోగులకు అవసరమైనఅత్యవసర వైద్య చికిత్సలు అందేవిధంగా ఆసుపత్రి కి చేర్చి ప్రాణాలను కాపాడుతున్నాయి.
నల్గొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ ప్రారంభమై ఏడాదికాలం పూర్తయింది.
ఈ ఏడాది కాలంలో 1500 మంది బాధితులకు సేవలందించింది. ఫోన్ చేయగానే కుయ్ కుయ్ మంటూ వినిపిస్తూ వచ్చి క్షతగాత్రుల పాలిట కల్పతరువు అవుతుంది.
తక్షణ వైద్య సేవలు పొందాల్సిన బాధితులను ఆస్పత్రులకుచేర్చిప్రాణాపాయంనుండికాపాడి,సంచార సంజీవని గా ప్రజల ప్రశంసలు పొందుతుంది డిండి108 అంబులెన్స్.జాతీయ రహదారులతో పాటు మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సమయంలో సంఘటన ప్రదేశానికి చేరి వైద్య సేవలు అందిస్తుంది. గుండెపోటు బాధితులకు అంబులెన్స్ లోనే సిపిఆర్ చేస్తూ ప్రాణాలను కాపాడేందుకు శ్రమిస్తున్నారు
డిండి 108 అంబులెన్స్ సిబ్బంది. 108 అంబులెన్స్లు క్షేత్రస్థాయిలో అనున్నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూసేవలుఅందిస్తున్నాయి. ప్రభుత్వప్రోత్సాహంతో ,సంస్థ వారి సహకారంతో టెక్నాలజీ సదుపాయాల వలన బాధితులకు దగ్గర సకాలంలో చేరుకోవడం మరియు వారికి మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుంది.
పరిస్థితులకు అనుగుణంగా మా సిబ్బందికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూఉన్నటేఅంబులెన్స్‌చేయవలెనువినియోగించుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం విజ్ఞప్తి చేశారు. 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న టెక్నీషియన్,పైలెట్లకు కూడా కాలానుగుణమైన శిక్షణఇస్తూ అప్రమత్తం చేస్తున్నాం. రాత్రి పగలు తేడా లేకుండా బాధితులకు సేవలు అందించడమేకర్తవ్యంగాసిబ్బంది సేవలందిస్తున్నారు. గతంతో పోలిస్తే అంబులెన్స్ లో కూడా కొత్త అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. 108 అంబులెన్స్ ద్వారా ప్రాణాపాయం నుండి బయటపడిన బాధితులు మా సిబ్బందిని
దీవించినప్పుడు ఎంతో అనుభూతిని పొందినట్లు 108 అంబులెన్స్ నల్లగొండ జిల్లా మేనేజర్ మధు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.
డిండి 108 అంబులెన్స్ లో పైలెట్లు గా ఆర్కపల్లి మహేష్, బర్పటిచంటి (ఈఎంటి) టెక్నీషియన్లు గా బాణాల భాస్కరాచారి,కొర్ర శంకర్ విధులు నిర్వహిస్తున్నారు.

## గ్రామాల ముఖచిత్రం మార్చుతున్న పల్లెపండుగ 2.0

- పల్లెలలో రహదారుల అభివృద్ధి.
- ప్రజల ఆరోగ్య సంరక్షణ కూటమి ప్రభుత్వ ధ్యేయం.
-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్.



జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (మైలవరం), జనవరి 7: పల్లెపండుగ 2.0తో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు.
జి.కొండూరు మండలంలోని గంగినేని గ్రామంలో 15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి, రూ.25 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్. మాట్లాడుతూ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గ్రామాల్లోనే హెల్త్ సెంటర్లు నిర్మాణంతో ప్రజల సమగ్ర ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు వారి ఇంటి దగ్గర నాణ్యమైన వైద్యసేవలు
అందించడమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కారు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, మరోవైపు పేదల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. జి.కొండూరు-గంగినేని వరకు కేజీవై రహదారి ఈ జనవరి నెలాఖరులోగా పూర్తి అవుతుందన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.30 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన చేశామన్నారు. పంచాయతీ రాజ్ బీటీ రహదారుల అభివృద్ధికి మరో రూ.12.20 కోట్లు మంజూరు అయినట్లు వెల్లడించారు.రైతులకు ఎరువుల కొరత లేకుండా పర్యవేక్షించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. గంగినేని గ్రామంలో అన్ని రోడ్లు సంపూర్ణంగా సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిస్తామని అన్నారు.గంగినేనిలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు ఘనస్వాగతం లభించింది. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన ఎంపీటీసీ మరియు ఉప సర్పంచ్.



జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 7 ద్వారకాతిరుమల .తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు సమక్షంలో ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం గ్రామ ఎంపీటీసీలు భీమడోలు మౌనిక-సురేష్ అలాగే ఉప సర్పంచ్ చీకట్ల శ్యామలసుందరరావు అధికారికంగా బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.చేరిన నాయకులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.
ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ , సీనియర్ నాయకులు వీరాస్వామి చౌదరి , అలాగే గ్రామానికి చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల నియంత్రణ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ అధికారులు.



జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 07 మాచర్ల పట్టణం లోని శ్రీ కోదండ రామాలయం లో బుధవారం నాడు మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండల ఎరువుల డీలర్లకు మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి అధ్యక్షతన ఎరువుల నియత్రణ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి యం. జగ్గారావు పాల్గొన్నారు. ఎరువుల డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎరువుల అమ్మకాలు జరపాలని, సంబంధిత ఫారం ఓ లు లైసెన్సు లో అమండమెంట్ చేసుకోవాలని, రైతులకు ఎరువుల అమ్మకాలు జరిపేటపుడు విధిగా బిల్లులు ఇవ్వాలని, యూరియా లభ్యత వివరాలను డిస్ప్లే బోర్డు లో పెట్టాలని, ఎంఆర్పి కి మించి ఎరువుల అమ్మకాలు జరపరాధని తెలియచేశారు. ఎరువుల అమ్మకాలు చేసిన వెంటనే, ఈ పాస్ లో సేల్ నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని వారి పై కఠిన చర్యలు తీసుకో బడతాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో లో ఐదు మండలాల వ్యవసాయ అధికారులు డి. పాప కుమారి, టి. బాలాజీ గంగాధర్, వయ్. అమీర్ రెడ్డి, కె. లక్ష్మా రెడ్డి, వయ్. పుల్లా రెడ్డి మరియు ఐదు మండలాల ఎరువుల డీలర్లు,
వ్యవసాయ విస్తరణ అధికారి యం. మార్కండేయులు, ఓ.అభిసిక్త వర్మ, జి. ప్రతాప కుమార్ లు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించిన మాచర్ల తాసిల్దార్ బి.కిరణ్ కుమార్





జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 07. మాచర్ల తహసీల్దార్ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు)తో ఎన్నికల పట్టికలో ఉన్న సమస్యలైన మసకబారిన ఓటర్ ఎంట్రీలు, లింగ తప్పిదాలు, సంబంధ లోపాలు, డీఎస్ఈ (డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్) ఓటర్లను పరిష్కరించేందుకు సమావేశం నిర్వహించారు.
సమావేశ ఉద్దేశ్యం బీఎల్ఓలు డోర్-టు-డోర్ సర్వేల ద్వారా ఓటర్ పట్టికలను ధృవీకరించడం లో కీలక పాత్ర పోషించాలని, చనిపోయిన ఓటర్లు, డూప్లికేట్లు, మారిన నివాసులు, తప్పుడు లింగం లేదా సంబంధ వివరాల వంటి లాజికల్ లోపాలను గుర్తించడం వారి బాధ్యత.ఇటువంటి సమావేశాలు ఎన్నికల సవరణలు లేదా ఎన్నికల ముందు ఎన్నికల పట్టికల ఖచ్చితమైన శుభ్రపరచడానికి నిర్ధారణ ఇస్తాయి.పరిష్కరించిన సాధారణ సమస్యలుమసకబారిన లేదా ట్రేస్ చేయలేని ఓటర్ ఎంట్రీలు ఇవి ఫీల్డ్ వెరిఫికేషన్ అవసరం అని,లింగ తప్పిదాలు , సంబంధ లోపాలు తండ్రి పేర్లు లేదా స్పెల్లింగ్ తప్పులు.డీఎస్ఈ ఓటరు డెమోగ్రాఫిక్ సమానతల ఆధారంగా సంభావ్య డూప్లికేట్లు గా గుర్తించబడినవి గా .బీఎల్ఓ బాధ్యతలుబీఎల్ఓలు ఫారమ్ 6, 7, 8 క్లెయిమ్స్/ఆబ్జెక్షన్లను సేకరిస్తారు, పీడబ్ల్యూడి ఓటర్లను గుర్తించి, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారికి నివేదిస్తారు. ఇది నోటీసులు మరియు సరిదుకోవడాలకు దారితీస్తుంది.
ఇటువంటి సమన్వయం ఓటర్ పట్టిక ల సమగ్రతను కాపాడుతూ, పాల్గొన్న ఓటర్ల సంఖ్యను పెంచుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం సందర్శించారుప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన ముఖ్యమంత్రిని టిడిపి పోలవరం మండలం అధ్యక్షులు ముంగిన కొండ మర్యాదపూర్వకంగా కలిశారు

ఏలూరు జిల్లా,పోలవరం మండలం
జన సముద్రం న్యూస్ జనవరి 8 :- (ప్రతినిధి సురేష్)
ఈ సందర్భంగా పోలవరం మండలంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.
ఈ సందర్భంగా కొత్తూరు చెరువు అభివృద్ధికి, మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని, పోలవరంలో డిఆర్డిఓ కార్యాలయం, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, శ్రీ మహానందీశ్వర స్వామి ఆలయమునకు భక్తులు వెళ్లేందుకు రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని, మౌలిక వసతులు భద్రత కల్పించాలని, 2013 భూ సేకరణ చట్టం సవరించి పూర్తిస్థాయిలో పునరావాసం మౌలిక సదుపాయాలు, పునరావాసం, ఇల్లు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూమికి భూమి వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిడిపి మండల అధ్యక్షులు మంగిని కొండా తో కలిసి నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఆదివాసి మహాసభ ప్రెసిడెంట్ మీడియా
వెంకటస్వామి, ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పలు వినతి పత్రాలు అందజేశారు.



ఈ సందర్భంగా టిడిపి మండలం అధ్యక్షులు ముంగిన కొండ మాట్లాడుతూ గోదావరి ప్రక్కనున్న పోలవరం పరిసర గ్రామాల ప్రజలకు త్రాగునీరు అందుబాటులో లేవని అన్నారు.
పోలవరం మండలం పరిసర గ్రామాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్తి ,ప్రాణ రక్షణకు పోలవరంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని , కృష్ణారావుపేట పుంత రోడ్డు నుండి బాడవ మీదుగా 2 కిలోమీటర్లు గ్రావెల్ రోడ్లు వేయాలని, కొత్త పట్టిసీమ నుండి హుకుంపేట వరకు మూడు కిలోమీటర్లు గ్రామాలు రోడ్డు వేయాలని అన్నారు. కొత్తూరు చెరువు అభివృద్ధికి, మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని, ఇసుక కాలవకు గండ్లు ,కడమ్మ కాలువకు పూడిక తీత, మంగళ వారి కురివిడి రిపేరు, జోడిమల్ల కురిమిడి, కర్రీ పంపు బోధికి చెక్ డ్యాం లు, పలు చెరువులకు పూడికతీత, గ్రావెల్ రోడ్లు, మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు అందజేసి కోరడంజరిగిందన్నారు. టిడిపి మండలం అధ్యక్షులు ముంగిన కొండ తో,నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, పట్నాల నారాయణరావు, పోతుల శ్రీనివాస్, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక వేడుక ఇస్తిమా... మొదటి రోజు ఇస్తిమాలో పాల్గొన్న వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 07:-
ఆధ్యాత్మిక వేడుక అయిన ఇస్తిమా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మత పెద్దలు ఇచ్చే అమూల్యమైన వచనాలు స్వీకరించడం ప్రతి ముస్లిం కర్తవ్యమని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె నియోజకవర్గం రామసముద్రంలో బుధవారం, గురువారం ఇస్తిమా జరుగుతుంది. రామసముద్రం మత పెద్దలు, స్దానిక ముస్లింల ఆహ్వానం మేరకు నిసార్ అహ్మద్ ఇస్తిమా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. మత పెద్దలు ఇచ్చిన అమూల్యమైన మాటలు శ్రద్ధగా విన్నారు. నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఇస్తిమా ముఖ్య ఉద్దేశం ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం, పరోపకారం, ప్రపంచ మానవాళి సుఖ,సంతోషాలతో జీవనం సాగించాలని ప్రార్థన



చేయడం అని వెల్లడించారు. ఇస్తిమాకు హజరైన వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెద్దలు ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. రెండవ రోజు గురువారం ముస్లింల క్రమశిక్షణతో ఇస్తిమాకు హజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మస్తాన్



సాబ్, జబీవుల్లా, సర్దార్, షంషీర్, బషీర్ వైస్ సర్పంచ్ టి.మస్తాన్, రియాజ్, సిరాజ్ బాషా, సయ్యద్ బాషా, జావేద్, చాంద్ బాషా, బాబా, బాబు, యూనస్, ఎన్. నవాజ్, ఇస్మాయిల్ భాయి, సాదిఖ్ భాయి, సాదిక్, జబివుల్లా, యాసిన్, కరీమ్ పాల్గొన్నారు.

## నకిలీ నోట్ల చలామణి చేసే అంతరాష్ట్ర ముఠా అరెస్ట్



జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 07
అన్నమయ్య జిల్లా పోలీసులు నకిలీ నోట్ల చలామణి కి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా ను అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి డిఎస్పీ మహేంద్ర తెలిపిన వివరాలు.. కర్ణాటక, తెలంగాణ ఏపీకి చెందిన 9 మంది నకిలీ నోట్ల ముఠాలోని నుంచి వచ్చి నకిలీ నోట్లను చలామణి చేస్తుండగా పట్టుకున్నారు. పట్టుబడ్డ వారిలో కర్ణాటక రాష్ట్రం బెల్గావ్ కు చెందిన మహమ్మద్ జుబేర్ మకందర్, హైదరాబాద్ మాణిక్యరెడ్డి, సుమన్, సైమన్, రమణప్ప సత్యసాయి జిల్లా, రామగిరి మండలం, పేరూరు గ్రామానికి చెందిన వెంకటేష్, మదనపల్లికి చెందిన రమణప్ప లను కురబలకోట మండలంలో నిన్నటి దినం ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు, సీఐ రవి నాయక్, క్రైమ్ పోలీసులు ప్రసాద్, చక్రపాణి తదితరులు నిందితుల వద్ద నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

## దశాబ్దాల చరిత్ర కలిగిన బెంగుళూరు బస్టాండ్ తరలింపు




జనసముద్రం న్యూస్,
మదనపల్లి, జనవరి 07:-
మదనపల్లి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఈరోజుసాయంత్రం ప్రైవేటు బస్సుల యజమానులు ట్రావెల్స్ యజమానులతో మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్. మహేంద్ర ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అన్నమయ్య జిల్లాగా మదనపల్లి జిల్లా కేంద్రాన్ని ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా మదనపల్లి పట్టణంలో గతం కన్నా ట్రాఫిక్ రద్దీ పెరిగిన దృష్ట్యా మదనపల్లి పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ లోని ప్రైవేట్ బస్సులు ఈనెల 16వ తేదీ వరకు మాత్రమే ఇక్కడ
బెంగళూరు బస్టాండ్ లోనికి అనుమతించడం జరుగుతుందని.
16వ తేదీ అనంతరం కదిరి రోడ్డులో ఉన్న టిప్పు సుల్తాన్ మైదాన ప్రాంతం గాని లేదా ఈ పది రోజులలో ప్రత్యామ్నాయ స్థలం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా డిఎస్పి మదనపల్లి పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేటు బస్సులయజమానులతో చర్చించారు.
ఈ సందర్భంగా వారు కూడా సానుకూలంగా స్పందించారు మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ దృష్ట్యా అందుకు ప్రజలందరూ కూడా
ఈ సందర్భంగా డిఎస్పీ తెలియజేశారు ఈ ప్రత్యేక సమావేశంలో మదనపల్లి ఆర్డీవో ప్రతాప్ మరియు పట్టణంలోని సిఐలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జనసముద్రం క్యాలెండర్ ను ఆవిష్కరించిన యస్ ఐ శోభ మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్ లక్కీరెడ్డిపల్లి





జనసముద్రం న్యూస్ జనవరి 7
లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శోభ, లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ యమ్ డి షఫీ నాయక్ జన సముద్రం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు ఎస్ఐ శోభ మాట్లాడుతూ పత్రికల అనేటటువంటివి ప్రజలకు, అధికారులకు వ్యవస్థలకు, మధ్య వారదులుగాను ప్రజలను చైతన్యపరిచే వ్యవస్థలుగా పనిచేస్తాయని తెలిపారు ప్రజలకు ఉపయోగకరమైనటువంటి, భద్రతా నియమాల గురించి, నేరాలు, శిక్షణ గురించి కూడా పత్రికలో తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలోటీడీపీ రాష్ట్ర ముదిరాజ్ అధికార కమిటీ సభ్యుడు లక్కిరెడ్డిపల్లె చౌక దుకాణ సంఘం అధ్యక్షుడు మండల రామాంజనేయులు, కావలి ఆంజనేయులు, తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, జనసముద్రం రిపోర్టర్ గంట వెంకటకృష్ణ, సంజీవరాజు, రామ్మోహన్ రాజు, మహమ్మద్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన శాప్ డైరెక్టర్ -కొవ్వాసు జగదీశ్వరీ.. ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్.





. ఏలూరు జిల్లా, పోలవరం,
జన సముద్రం న్యూస్ జనవరి 8:- ( ప్రతినిధి సురేష్)
ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ప్రాజెక్ట్ హెలిఫ్యాడ్ వద్ద రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు..రాష్ట్రంలో ఉన్న క్రీడాకారులకు , క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఒంటిమిట్టలో ప్రభుత్వ కార్యాలయాలే లక్ష్యంగా దుండగుల చోరబాటు





- ఎంపీడీవో కార్యాలయం తర్వాత తహసిల్దార్ కార్యాలయంలోనూ చొరబాటు
- మందుబాబుల పనా? దొంగల పనా? ఇంటి దొంగల పనా?
-రంగంలోకి దిగిన డాగ్ స్క్వాడ్

**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, జనవరి 7:**
ఒంటిమిట్ట మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలే లక్ష్యంగా దొంగలు తెగబడటం కలకలం రేపుతోంది. మంగళవారం రాత్రి ఎంపీడీవో కార్యాలయంలో దొంగతనానికి పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తులు, అదే రాత్రి లేదా సమీప సమయంలో తహసిల్దార్ కార్యాలయంలోనూ చొరబాటుకు ప్రయత్నించారు.
మొదట ఎంపీడీవో కార్యాలయంలో రెండు గదుల తాళాలను పగులగొట్టి బీరువాలను తెరిచిన దుండగులు, అక్కడ నుంచి మరో ప్రభుత్వ కార్యాలయంపై దృష్టి సారించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయితే ప్రస్తుతానికి ఎంపీడీవో కార్యాలయంలో ఏ వస్తువులు లేదా నగదు మాయం కాలేదు.అంతేగాకదస్త్రాలుఏమైనామాయమయ్యా యా అనే అంశంపై అధికారులు పరిశీలించారు. అయితే దస్త్రాలేవీ అపహరించలేదని ఎంపీడీవో సుజాతమ్మ తెలిపారు.తాళం లేని తలుపే ప్రవేశ మార్గంఎంపీడీవో కార్యాలయ ఉత్తర వైపున ఉన్న ఒక డోర్‌కు తాళం వేయకపోవడంతో అదే మార్గంగా దుండగులు లోపలికి ప్రవేశించినట్లు ప్రాథమిక అంచనా. భద్రతా లోపాలపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సీసీ కెమెరాలు లేవు దర్యాప్తుకు అడ్డంకిఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయంలో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల దుండగుల కదలికలపై ప్రత్యక్ష ఆధారాలు లభించక, ఇది పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది. దర్యాప్తు పూర్తిగా పరోక్ష సమాచారం, అనుమానాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.మూడు కోణాల్లో పోలీసుల దర్యాప్తుఈ వరుస ఘటనలపై పోలీసులు మూడు కోణాల్లో విచారణ చేపట్టారు. రాత్రివేళ మద్యం సేవించి చేసిన మందుబాబుల అల్లరా?
ముందస్తు సమాచారం తో వచ్చిన పక్కా దొంగల పనా? కార్యాలయ వ్యవహారాలపై అవగాహన ఉన్న ఇంటి దొంగల ప్రమేయమా? అన్న అన్ని కోణాలను పరిశీలిస్తున్నారు.తహసిల్దార్ కార్యాలయంలోనూ దొంగతనంఒంటిమిట్ట తహసిల్దార్ కార్యాలయంలో కూడా దొంగల చొరబాటు కలకలం రేపింది. కార్యాలయంలోని బాత్రూం వెనుక భాగంలో ఉన్న వెంటిలేటర్‌కు అమర్చిన అద్దాలను తొలగించిన దుండగులు, అదే మార్గంగా లోపలికి ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో లోపలికి ప్రవేశించిన వ్యక్తికి గాయాలైనట్లు సమాచారం. బాత్రూంలో రక్తపు మరకలు స్పష్టంగా కనిపించడంతో దొంగలకు గాయాలు తగిలినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ఇది దర్యాప్తులో కీలక ఆధారంగా మారే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే సిఐ నరసింహారాజు, ఎస్ఐ శ్రీనివాసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సమగ్ర విచారణకు శ్రీకారం చుట్టారు. రక్తపు మరకల ఆధారంగా దుండగుల ఆచూకీ గుర్తించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం ను రంగంలోకి దించారు.ప్రజల్లో భయాందోళనఒకే రాత్రిలో లేదా సమీప సమయంలో రెండు ప్రభుత్వ కార్యాలయాల్లో దొంగతనాలకు ప్రయత్నం జరగడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. ప్రభుత్వ కార్యాలయాలకే భద్రత లేకపోతే తమ ఇళ్లు, దుకాణాల పరిస్థితి ఏమిటన్న భయం వ్యాపారుల్లో వ్యక్తమవుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి గస్తీని పటిష్టం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# లక్కిరెడ్డిపల్లిలో 30 లక్షల నిధులతో ఆయుష్మ హాస్పిటల్ శంకుస్థాపన చేసిన మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 7:**
లక్కిరెడ్డిపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన దాదాపు 30 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించబోతున్న ఆయుష్మ హాస్పిటల్ కు టెంకాయ కొట్టి భూమి పూజచేసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లి ఆయన మాట్లాడుతూ..
మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సారథ్యంలో లక్కిరెడ్డిపల్లి మండలం అభివృద్ధి పదంలో నడుస్తోందని పేర్కొన్నారు.
మున్ముందు లక్కిరెడ్డిపల్లి మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహించబోతున్నామని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలియజేశాడు హాస్పిటల్ ను తనిఖీ చేసి పేషెంట్లకు ఎటువంటి ఇబ్బందులు
కలగకుండా చూడాలని డాక్టర్లను కోరడం జరిగింది. ఇప్పటికే హాస్పిటల్కు 22 లక్షలతో సిమెంట్ రోడ్డు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు సమకూరుస్తామని డాక్టర్లు కూడా అందుబాటులో ఉండి వచ్చిన రోగులకు సకాలంలో వైద్యం అందించాలని కోరాడు హాస్పిటల్ లో పనిచేస్తున్న సిబ్బంది అందరూ అందుబాటులో
ఉండి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించాడు హాస్పటల్ కు కావాల్సిన సౌకర్యాల గురించి మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని లక్ష్మి ప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చాడు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ , హాస్పిటల్ సూపర్డెంటెంట్ విష్ణు శివప్రసాద్ , ఆయుష్మ మెడికల్ ఆఫీసర్ ఖాదర్ వలీ మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ , రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు ,హాస్పిటల్కమిటీ చైర్మన్ కొండూరు వెంకటరామరాజు , క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం , లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మీరాజు మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి , మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, పృథ్వీరాజ్, సర్పంచులు కేశవయ్య, లక్ష్మీనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు ఆరిఫ్,
సిద్ధక వెంకటరామరెడ్డి, ధర్మరాజు,సుధీర్ కుమార్, జనార్ధన్ రెడ్డి, మండ్ల రామాంజనేయులు, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్,మూగి రమణ, సుబ్బారెడ్డి,
కాజా, కావలి ఆంజనేయులు, బాబుల్ రెడ్డి, చింతకుంటపల్లి బాబు, డీలర్ అన్వర్ భాష, తెలుగు యువత అధ్యక్షుడు ఫకీరయ్య, ధర్మారెడ్డి, ఐ టి డి పి అధ్యక్షుడు రౌతు శివశంకర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి రమ్య రాయల్, డీలర్ సుబ్బయ్య, వసంతు కృష్ణమోహన్ రెడ్డి, ధన కుమార్, గంటా
వెంకటకృష్ణ,జానకిడిబాలు, కట్టమీద ఆంజనేయులు, కట్టమీద గణేష్, రెడ్డప్ప రెడ్డి, వివేకానంద రెడ్డి, మురికి నాటి వెంకటరమణ, యోగాంజుల్ రెడ్డి, నాగ మల్లయ్య నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ఆధ్వాన్న స్థితిలో పేరురుపాడు గ్రామం డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి : పి.రూబెన్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జనవరి 7 ;**
పల్నాడుజిల్లా బొల్లాపల్లి మండలంలోని పేరురుపాడు డ్రైనేజీ వ్యవస్థ దుస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. బజారులకి ఇరువైపులా డ్రైనేజీ దగ్గర లేకపోగా ఉన్న కాలువలు మూసుకొని పోయి ఉన్నాయి. దీంతో మురుగు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఎక్కడ నీళ్లు అక్కడే ఆగిపోయి ఉన్నాయి. దీని వల్ల దోమలు చేరి దుర్గంధం వెదజల్లుతూ అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. గ్రామంలో గల డ్రైనేజి కాలువలు ఏ నాడూ శుభ్రం చేసిన పాపాన పోలేదు. మరి గ్రామానికి వచ్చే నిధులు ఎటు పోతున్నవి. అంతే కాకుండా ఊరంతా కుక్కలు, కోతుల బెడద భయంకరంగా ఉంది. గ్రామంలో కుక్కలు, కోతులు లేకుండా చేసి, వాటినుండి విముక్తి కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రజలు జ్వరాలతో బాధలు పడుతున్నారు. కనీసం ప్రాథమిక వైద్యం కూడ అందుబాటులో లేక అనేక రకాలుగా గ్రామస్థులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి. ఊర్లోకి ఆర్టీసీ బస్ సౌకర్యం కూడ లేని దుస్థితి. ఆటోల పై ఆధారపడాలి. 5 వేలకు పైగా జనాభా కలిగిన గ్రామానికి కనీసం బస్ సౌకర్యం గానీ, వైద్య సౌకర్యం గానీ లేకపోవడం విచారకరం. గత నెల క్రితం సంభవించిన వర్షాలకు జరిగిన పంట నష్టాలను పరిశీలించిన దాఖలాలు లేవు. నాటుకున్న పోగాకు నారు మొదటి దశలోనే పాసిపోయింది, చేసేది లేక చెడగొట్టి రైతులు మళ్ళీ నాటుకున్నారు. దాదాపు 20 నుండి 25 వేల రూపాయలు నష్టం. ఇప్పుడు మిర్చి పంటకు వస్తున్న చీడ పీడలను ఎలా ఎదుర్కోవాలో చెప్పే నాథుడే లేదు. దాని వల్ల పెట్టుబడులు కూడా రావేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ అధికార యంత్రాంగం ఏంచేస్తుంది..
రైతుల పంటల సమస్యలకు పరిష్కారం ఎవరు చెయ్యాలి. వీటన్నింటికి కూటమి ప్రభుత్వం యొక్క బాధ్యత కాదా? ఖచ్చితంగా ఇది ప్రభుత్వం యొక్క బాధ్యత. ముందుగా గ్రామం పారిశుద్యం పై దృష్టి



సారించి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని, కోతులు, కుక్కల బారి నుండి రక్షణ కల్పించాలని, మిరప పంట పై వస్తున్న తెగుళ్ల నుండి రైతులను కాపాడాలని, గ్రామంలో ఉన్న వృద్ధులను లెక్కించి వృద్ధాప్య పింఛను లేనివారికి వెంటనే ఇవ్వాలని, సూపర్ సిక్స్ వాగ్దానాలను కూడ అమలు కావలసిన వాటిని అమలు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ అమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమెల రూబెన్‌కూటమిప్రభుత్వానికి తెలియజేయుచున్నారు.

# క్రీడా స్ఫూర్తిని రెట్టింపు చేయనున్న అర్ధవీడు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్అర్ధవీడు




**జనవరి 7 (జనసముద్రం న్యూస్)**
సంక్రాంతి, రిపబ్లిక్ డే పండుగలను పురస్కరించుకుని అర్ధవీడు మండలంలో క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని పంచేలా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించనున్నారు. పల్లె స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతిభావంతమైన జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొననున్నాయి.ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నమెంట్‌లో ప్రతి మ్యాచ్‌ను 10 ఓవర్లతో నిర్వహించనున్నారు. విజేతల కోసం నిర్వాహకులు ఆకర్షణీయ నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతిగా రూ.25,000, రెండో బహుమతిగా రూ.15,000, మూడో బహుమతిగా రూ.8,000, నాలుగో బహుమతిగా రూ.5,000 అందజేయనున్నారు. ప్రతి జట్టు నుంచి ఎంట్రీ ఫీజుగా రూ.800 మాత్రమే నిర్ణయించారు.క్రీడల ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల జట్లు వివరాల కోసం 90523 45576, 90529 90284 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# పెద్దఅవుటపల్లి జోసఫ్ తంబి మహోత్సవాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు ఆహ్వానం



**గన్నవరం జనవరి 7 జన సముద్రం ప్రతినిధి సురేష్ :**
కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెద్దఅవుటపల్లిలో సెయింట్ జోసఫ్ తంబి 81వ వర్ధంతి మహోత్సవాలు జనవరి 13 నుంచి 15వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి.
ఈ వేడుకలకు హాజరుకావాల్సిందిగా గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ను పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ పాలడుగు జోసఫ్ ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల విశిష్టత, భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా ఫాదర్ జోసఫ్ వివరించారు. ప్రతి ఏటా ఈ వర్ధంతి మహోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో
తరలివస్తారని, ఈ ఏడాది కూడా వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు కొలుసు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, రెబ్బా తంబి తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, జనవరి 7 ;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఎస్కేబిఆర్ కాలేజీ గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాల్లో భాగంగా భవనాసి పద్మావతి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ వేడుకల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపి, టోర్నమెంట్ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, వజ్రం నాయక్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, కొమెర అనంతరాములు, మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం, అన్వర్ బాషా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిమూలం యామయ్య జ్ఞాపకార్థం సోదరి, కుమార్తెలు ఇచ్చిన ఇందుకు హాజరైన మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 7 :**
లక్కిరెడ్డిపల్లి మర్రిచెట్టు వద్ద నివాసం ఉంటున్న ఆదిమూలం చిన్నప్ప కుమారుడు, స్వర్గస్తులైన ఆదిమూలం యామయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి టీచర్ ఆదిమూలం రామచంద్ర సోదరుడు అయినా ఆదిమూలం యామయ్య అనారోగ్య కారణంగా స్వర్గస్తులవ్వడం అవడం జరిగింది ఆయన జ్ఞాపకార్థం ఆయన సోదరులు, సోదరి, కుమార్తెలు, అల్లుళ్లు, బావమరిది గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బంధుమిత్రులకు స్నేహితులకు, పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఘనంగా విందు భోజనాలు ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగినది ఆదిమూలం చిన్నప్ప ఆరోగ్యాన్ని అడిగి మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలుసుకున్నాడు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్మోహన్, ఆదిమూలయామయ్య బంధుమిత్రులు, సోదరులు, పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు

# ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం డైరీని ఎమ్మెల్యే జూలకంటి కి అందజేసిన పవన్ సాయి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 7 :**
మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం డైరీ ని రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ సముద్రాల పవన్ సాయి అందజేశారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## గ్రామీణ ప్రాంతానికి విస్తరించిన ఫ్రీమాసన్రీ సేవా కార్యక్రమాలు

### ఒక సాధారణ వ్యక్తి వెంకట్ సేవా సంస్థ స్థాపించి ఎంతో మందికి అండగా నిలవడం ఆశ్చర్యకరం కలిగింది విష్ణుభట్ల







**గన్నవరం జనవరి 7 జనసముద్రం ప్రతినిధి సురేష్:**
కృష్ణాజిల్లా గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో ఫ్రీమాసన్రీ జి.లార్జ్ అమరావతి466 ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు, నూతన వస్త్రాలు, స్నాక్స్ మరియు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫ్రీమాసన్రీ జి.లార్జ్ అమరావతి466 సెక్రటరీ విష్ణుభట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఫ్రీమాసన్రీ అనేది ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన సోదరత్వ సేవా సంస్థ అని ఆయన తెలిపారు. మానవ సేవ, నైతిక విలువల పెంపకం, సామాజిక బాధ్యతల నిర్వర్తనే ఫ్రీమాసన్రీ ప్రధాన లక్ష్యమని విష్ణుభట్ల పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఒక సామాన్య వ్యక్తిగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ సేవా భావంతో సంస్థను స్థాపించి పేదలు, దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, విద్యార్థులకు అండగా నిలవడం ఎంతో అభినందనీయమని విష్ణుభట్ల అన్నారు. మానసిక దివ్యాంగుల కోసం స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు అందించడం గొప్ప సేవగా కొనియాడారు. ఇలాంటి సేవా సంస్థలకు సమాజం బాధ్యతగా అండగా నిలవాల్సిన అవసరం ఉందని, తమ సంస్థ తరఫున స్పందన కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని విష్ణుభట్ల హామీ ఇచ్చారు.ఫ్రీమాసన్రీ డబ్ల్యు. మాస్టర్ జగన్నాథ్ మాట్లాడుతూ
విశ్వాసం,ఆశ,సేవ ఈ మూడు విలువలే ఫ్రీమాసన్రీ పునాదులని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఫ్రీమాసన్రీ జి.లార్జ్ అమరావతి466 సంస్థకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రీమాసన్రీ సభ్యులు అంగజాల హనుమాన్, బి.లోకనాథం, జి.హరి శివకుమార్, కె.కృష్ణకుమార్ గార్లతో పాటు స్పందన కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించాలి: రాజకీయ, ప్రజా సంఘాల నాయకుల హెచ్చరిక

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 7 ;**
పల్నాడు ప్రాంత వాసులకు చిరకాల స్వప్నంగా 7 దశాబ్దాల నుండి మిగిలిన వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,వరికపుడిసెల జలసాధన సమితి ట్రెజరర్ కుర్రి పున్నారెడ్డి అధ్యక్షులు బత్తుల వీరయ్య ,గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి కోట నాయక్, ఎం సిపిఐ నాయకులు అబ్రహం లింకన్, విశ్రాంత డిప్యూటీ డిఇఓ గాదె రామకృష్ణ, ఎం సిపిఐ యు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాచర్ల, దుర్గి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కాలా శివయ్య, దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగు జార్జి, వరికపూడిసెల జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి పల్నాడు శ్రీను, ఎం.ఆర్.పి ఎస్ నాయకులు మాచర్ల దానియేలు, మాచర్ల రూబేను, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము శ్రీనివాసరావు ముదిరాజ్,



సింగాల నరేష్, జెట్టి సంజీవరెడ్డి,బీసి నవచైతన్య నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.
స్థానిక సిపిఐ కొమెర వీరాస్వామి భవన్ లో బుధవారం జరిగిన నూతన కమిటీ నిర్మాణం భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**
పల్నాటి ప్రాంత వాసులకు వరికపూడిసశెల ప్రాజెక్టు కలగానే మిగిలిందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఏడు దశాబ్దాల నుండి ప్రాజెక్టు నిర్మాణపు పనులు మాత్రం ప్రారంభానికి నోచుకోవటం లేదన్నారు. పాత జీవో నెంబర్ 104 ప్రకారం సుమారు 24,900 ఎకరాలకు సాగు నీటికి అన్ని అనుమతులు వచ్చినా పనులు ఎందుకు ప్రారంభించడం లేదో చెప్పాలన్నారు. కొత్త జీవో 583 ను సాకుగా చూపి 84,500 ఎకరాలకు నిరందిస్తామంటూ, పనులు ప్రారంభంచమంటే అనుమతులు ఇంకా రావలసి ఉందంటూ మాట్లాడటంలో అర్థం లేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణపు పనులలో జాప్యం నిర్వహిస్తే ఉద్యమించక తప్పదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. జనవరి 12 నుండి జూన్ 12 వరకు ప్రాజెక్టు కోసం ఉద్యమిస్తామని అన్నారు.
ఐదు నెలల కాలంలో ఇంటింటికి వరికపూడిశెల కరపత్రాలతో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. తర్వాత నిరవధిక నిరాహార దీక్ష కైనా వెనుకాడేది లేదన్నారు.
ఈ సందర్భంగా జలసాధన సమితి నూతన కమిటీపై చర్చించి, అనంతరం వరికపూడి శెలకరపత్రాలనుఆవిష్కరించారు.

## కొయ్యూరులో తెలుగుదేశం పార్టీ మండల సమావేశం.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి చేయాలి: యం.వి.వి. ప్రసాద్.

**కొయ్యూరు జన సముద్రం న్యూస్.జనవరి తేది 7:**
అల్లూరి జిల్లా,పాడేరు నియోజకవర్గం,కొయ్యూరు మండలం కొయ్యూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల సమావేశం ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,జీసీసీ మాజీ అధ్యక్షులు యం.వి.వి.ప్రసాద్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో తెలుగుదేశంపార్టీని మరింత బలోపేతం చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు,కార్యకర్త సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.
అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా పార్టీ



నాయకులు,కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈసమావేశంలోసర్పంచులుబాలరాజు, సింహాచలం,వెంకటలక్ష్మి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరామూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, మాజీ మండల అధ్యక్షులు లోతా భీమరాజుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రదర్ జోసఫ్ తంబి వర్ధంతి వేడుకలు పెద్ద అవుటపల్లి నవదిన ప్రార్థనలు నాలుగవ రోజు

**గన్నవరం జనవరి7 జనసముద్రం ప్రతినిధి సురేష్ :**
పెద్ద అవుటపల్లి కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలంబ్రదర్ జోసెఫ్ తంబి 81వ వర్ధంతి వేడుకలలో నవదిన ప్రార్ధనలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి. సాయంత్రం 5:30 గంటలకు జపమాల ప్రార్ధన అనంతరం, రెవ. ఫాదర్ పూదోట దానయ్య, విచారణ గురువులు (నర్మెట్ట, వరంగల్ మేత్రాసనం) దివ్యబలిపూజ సమర్పించారు.సభ క్రైస్తవుల సమూహ ప్రయాణం" అనే అంశం గురించి మాట్లాడుతూ క్రైస్తవ్యం అనేది ఐకమత్యానికి నిదర్శనం అని ఎలాంటి బేదాలు, తారతమ్యాలు లేకుండా అందరూ కలిసినట్టుగా ముందుకు సాగే ప్రయాణమే క్రైస్తవ జీవిత ప్రయాణం. ఈ ప్రయాణం లో అందరూ కలిసి నడవాలని విశ్వాసంలో ఒకరికి ఒకరు తోడుండాలి అని వేద హింసలలో విశ్వాసాన్ని బలపరచుకోవాలని, ఐకమత్యంగా కలసి ఉండాలని తెలియచేశారు.
బ్రదర్ జోసఫ్ తంబి గురించి మాట్లాడుతూ
తంబి జీవితం మనకు ఆదర్శప్రాయమని ప్రజలలో ఐకమత్య స్ఫూర్తిని పెంచారని తంబి కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా అందరితో కలిసి



జీవించారని, అందరి మేలును ఆకాంక్షించారని తెలియచేశారు. జీవించి ఉండగా ఎన్నో మేలులు చేసిన తంబి ఇప్పుడు ఆయన సమాధి వద్దకు వచ్చి ప్రార్థించే వారికి ఎన్నో అద్భుతాలు చేస్తున్నారని, అటువంటి ధన్యజీవి మన మధ్యలో నివసించి వుండటం మన అదృష్టం అన్నారు.ఈ రోజు కతోలిక సభ కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు, నాలుగవ రోజు కొనియాడిన ఫాతిమా నగర్, ఎఫ్ సి సి సిస్టర్లు కోసం ప్రార్ధించారు. పూజానంతరం తంబి పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ జోసఫ్ పాలడుగు విచారణ గురువులు



అభిలాష్ గోపు, సహాయక గురువులు కలిసి దివ్యబలిపూజ సమర్పించిన ఫాదర్ పూదోట దానయ్య సన్మానించారు.తంబి పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ జోసఫ్ పాలడుగు మాట్లాడుతూ నేను గన్నవరం నియోజక వర్గం ఎం ఎల్ ఏ యార్లగడ్డ వెంకటరావు ఎండిఓ, ఇఓపిఆర్డి,హనుమాన్ జంక్షన్ సి ఐ ని, ఆత్కూరు ఎస్ ఐ ని, పి హెచ్ సి డాక్టర్ ని కలిసి మర్యాదపూర్వకంగా తంబి ఉత్సవాలకు ఆహ్వానం పలికి సహకరించమని కోరానని తెలిపారు.

## క్షయ నిర్మూలన దిశగా ముందడుగు ఊలపల్లిలో ఉచిత వైద్య పరీక్షల శిబిరండాక్టర్ దుర్గాదేవి ఆధ్వర్యంలో ఉచిత ఎక్స్‌రే క్యాంపు




**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, జనవరి:07**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం,క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బిక్కవోలు ప్రాథమిక వైద్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దుర్గాదేవి ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత ఎక్స్‌రే క్యాంపులో ఆమె పాల్గొని క్షయ అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ, క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని స్పష్టం చేశారు. క్షయ అనుమానితులు తప్పనిసరిగా కఫం పరీక్షలు, ఛాతి ఎక్స్‌రేలు, రక్త పరీక్షలు సహా ఇతర నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని, క్షయ వ్యాధిగ్రస్తులకు పూర్తి కాలపు ఉచిత చికిత్సతో పాటు నెలకు రూ.1000 చొప్పున ఆర్థిక సహాయం, అదనపు పోషకాహార కిట్లు అందిస్తోందని ఆమె వివరించారు.ప్రత్యేకంగా మండలంలోని రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు, కుటీర మరియు లఘు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు తప్పనిసరిగా ఛాతి ఎక్స్‌రే, కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శీతాకాలంలో దీర్ఘకాలిక దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆమె హితవు పలికారు.ఈ శిబిరంలో మొత్తం 101 మందికి ఛాతి ఎక్స్‌రేలు, 28 మందికి రక్త పరీక్షలు (బ్లడ్ టెస్టులు) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సోమరాజు, టిబి సూపర్వైజర్ బి. మహేష్‌బాబు, జి. శ్రీనివాస్, జీ. శీను, వి. శ్రీనివాస్, యు. శిరీష, డి. జ్యోతిక, సిహెచ్‌డీ దేవి, కే. మహాలక్ష్మి, ఆర్. అచ్చియమ్మ, ఎం. పార్వతి, కే. వెంకటలక్ష్మి, కే. మంగలక్ష్మి, కే. దుర్గ, కే. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## "అమరావతి న్యూస్" దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ది ఆటో అండ్ ఎంప్లాయిస్ ఫైనాన్స్ నాయకులు



**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 7 ;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో ది ఆటో అండ్ ఎంప్లాయిస్ ఫైనాన్స్ ఆఫీస్ నందు అధ్యక్షులు బొగ్గరపు శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు గణిత అమరయ్య లు కలిసి అమరావతి న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ను బుధవారం ఆవిష్కరించడం జరిగింది. అధ్యక్షులు బొగ్గరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమరావతి న్యూస్ దినపత్రిక రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించి అభివృద్ధి పథంలో నడవాలని కొనియాడారు. ఉపాధ్యక్షులు గణితి అమరయ్య
ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే చిర్రి

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి:**
ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఏలూరు జిల్లా పోలవరం పర్యటనలో భాగంగా పోలవరం నియోజకవర్గానికి విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గూటాల గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూడా పాల్గొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు, ప్రాంత సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం పోలవరం నియోజకవర్గ అభివృద్ధి అంశాలు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా పోలవరం ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, ఉపాధి అవకాశాలు, యువతకు ఉద్యోగ అవకాశాలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ మనుగు రవికుమార్, జిల్లా కార్యదర్శి కరాటం సాయి, పోలవరం మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని, కొయ్యలగూడెం మండల ప్రెసిడెంట్ తోట రవి,ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏవి, మొగళ్ళ హరిబాబు, అయ్యప్ప, మామిడిపల్లి స్వాతి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో జనసైనికులు, అభిమానులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## ముందుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

### కేక్ కట్ చేసి ఆప్యాయంగా చర్చించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధిఏలూరు జిల్లా :**
పోలవరం మండలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అధికారిక పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టుకు విచ్చేసిన ముఖ్య మంత్రివర్యులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా, ఆత్మీయంగా స్వాగతం పలికారు.
పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి తో కలిసి పోలవరం ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమగ్రంగా పరిశీలించారు. అనంతరం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రాజెక్టు పురోగతి, సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సమీక్ష సమావేశం అనంతరం రేపు జరగనున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కేక్ కట్ చేసి ఆప్యాయంగా ముచ్చటించారు.ముఖ్యమంత్రి స్వయంగా ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రివర్యులకుప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram